జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 01 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 115 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:56 AM , సూర్యాస్తమయం : 06:50 PM. దిన ఆనందాది యోగము : ధూమ్ర యోగము , ఫలితము: ధననష్టము , కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నేటినుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

**తత్కాల్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి**

న్యూఢిల్లీ,జూన్ 30(ప్రజాజ్యోతి): కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్‌బుకింగ్‌లో నిబంధనల అమలుపై రైల్వేబోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచి కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్ బుకింగ్‌లు అమలులోకి

మిగతా1 2లో..

## డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు?

**కర్ణాటకలో సీఎం మార్పు వ్యవహారం.. అంతా అదిష్టానం చేతిలో ఉందన్న ఖర్గే**

బెంగళూరు,జూన్ 30(ప్రజాజ్యోతి): కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు జరగనుందని గత కొన్ని

మిగతా 2లో..

# ఉత్కంఠకు తెర

## విధేయత, సీనియారిటికే ప్రాధన్యం

## తెలంగాణ బీజేపీ సారథిగా రామచంద్రరావు

## అందరినీ కలుపుకుని పోతానని వెల్లడి

తెలంగాణ భాజపా అధ్యక్షుడిగా ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. ఈ పదవికి మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేరు ఖరారైంది. ఈ మేరకు నామినేషన్ వేయాలని పార్టీ అధిష్ఠానం ఆయన్ను ఆదేశించింది. మధ్యాహ్నం 2 గంటలకు రామచందర్‌రావు నామినేషన్ దాఖలు చేసారు. రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు ఎవరికి అప్పగించాలన్న విషయంపై భాజపా అగ్రనేతలు తీవ్ర కసరత్తు చేశారు. ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేర్లు బలంగా వినిపించాయి. ఈ క్రమంలో రామచందర్‌రావు పేరును ఖరారు చేశారు. ఆరెస్సెస్‌తో పాటు కొందరు సీనియర్ నేతలు ఆయన పేరును బలంగా ప్రతిపాదించినట్లు తెలిసింది. అధికార కాంగ్రెస్‌ను ఎదుర్కోవడం, పార్టీని బలోపేతం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలను కొత్త అధ్యక్షుని ఎంపికలో పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం.



హైదరాబాద్,జూన్26(ప్రజాజ్యోతి): గత 40 ఏళ్లుగా పార్టీలో రామచంద్రరావు వివిధ హోదాల్లో పనిచేశారు. విద్యార్థి పరిషత్ నాయకుడిగా, లాయర్‌గా సేవలు అందించారు. ముందునుంచి పార్టీలో ఉంటూ సేవ చేసిన కారణంగా ఆయనను అధ్యక్ష పదవి వరించింది. అంతా కలిసికట్టుగా ముందుకెళ్తాం అని బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు తెలిపారు. బిజెపి పార్టీలో ఆధిపత్య

మిగతా 2 లో..

### పార్టీ అధ్యక్ష పదవి ఎంపికవేళ..

- బీజేపీకి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా
- కిషన్ రెడ్డిని కలిసి రాజీనామా లేఖ అందచేత
- పరాకాష్టకు రాజాసింగ్ క్రమశిక్షణారాహిత్యం
- పోటీకి సరైన రీతిలో పత్రాలు సమర్పించకుండా యాగీ
- రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్‌కు సమర్పించాలి
- తెలంగాణ బీజేపీ పార్టీ కీలక ప్రకటన

హైదరాబాద్,జూన్ 30(ప్రజాజ్యోతి): పార్టీపై గతకొంతకాలంగా బహిరంగ విమర్శలు చేస్తూ..పార్టీ విధానాలను తప్పుపడుతూ వచ్చిన ఎమ్మెల్యే రాజాసింగ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న వేళ ఆ పార్టీలో ఈ కీలక పరిణామం చోటు

మిగతా 2 లో..

# ఘోర ప్రమాదం

## పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

**మంటలు చెలరేగి 13మంది దుర్మరణం**

- వెంటనే సహాయక చర్యలకు దిగిన అధికారులు
- వివిధ ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స
- పాశమైలారం వద్ద ఉద్రిక్తత
- తమవారి ఆచూకీ చెప్పాలని పలువురు డిమాండ్
- పరిశ్రమలోకి చొచ్చుకు వెళ్లేందుకు యత్నం
- ప్రధాని మోడీ దిగ్భ్రాంతి, ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- పాశమైలారం ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యానికి ఆదేశం
- ఘటనపై పవన్, లోకేశ్ దిగ్భ్రాంతి





సంగారెడ్డి,జూన్26(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సీగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ పేలుడు సంభవించడంతో పరిశ్రమ తునాతునకలైపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 13 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9 గంటల సమయంలో సీగాచి కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద

మిగతా 2 లో..

# బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం

- పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించండి
- ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు ఉన్నాయి
- కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం



న్యూఢిల్లీ,జూన్ 30(ప్రజాజ్యోతి): పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని కమిటీ అభిప్రాయపడింది.బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను నిపుణుల కమిటీ పరిశీలించింది. అయితే, 1983లో గోదావరి ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని అభిప్రాయపడింది. ఈ ప్రాజెక్టులో నీటి నిల్వపై కేంద్రంతో

మిగతా 2 లో..

## అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

**నక్సల్స్‌లో చర్చలు జరపాలంటే ప్రోత్సహించినట్లా**

**అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ పీసీసీ చీఫ్ మహేష్**

హైదరాబాద్,జూన్ 30(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డురంగా

మిగతా 2 లో..

## ఉచిత బస్సు పొందిన 191 కోట్ల మంది మహిళలు

**వారి ప్రయాణం విలువ రూ.6,300 కోట్లు**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



హైదరాబాద్,జూన్ 30(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలో కొత్తకాలనీలు పెరుగుతున్నాయని, అందుకు అనుగుణంగా కొత్త రూట్లలో ప్రయాణికుల సౌకర్యాలు పెంచేలా ఆర్టీసీ బస్సులు నడిపిస్తున్నామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డిమాండ్‌కు అనుగుణంగా సర్వీసులు నడిపేందుకు ఆర్టీసి సిద్దంగా ఉందన్నారు. ఒకే రూట్‌లో వెళ్లే వారుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వారికి ప్రత్యేక బస్సులు వేస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసీలో ఇప్పటి వరకు 191 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, వారి ప్రయాణం

మిగతా 2 లో..




# సంపాదకీయం

## స్వామినాథన్ సిఫార్సులపై నిర్లక్ష్యం!

దేశంలో ఉత్పత్తికి సంబంధించిన అన్ని సరకులకు, సామగ్రికి లాభసాటి ధరలను నిర్ణయించి అమ్ముకొనే స్వేచ్ఛ వాటి ఉత్పత్తిదారులకు వుండగా, ఒక్క వ్యవసాయ ఉత్పత్తుల విషయంలోనే రైతుకు అటువంటి స్వేచ్ఛ లేకపోడం దారుణం. అన్నదాతలు చేసుకున్న పాపామో ఏమో కానీ మద్దతు ధరల కోసం ఏటా ఎదురుచూపులే. అన్యాయంగా రైతుల శ్రమ మీద దళారులు బాగు పడుతున్నారు. పంటలు పండించిన రైతులు మాత్రం రోజురోజుకీ కుంగిపోతున్నారు. ఈ దుస్థితి తొలగాలంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన విధంగా అసలు ఖర్చుకి రైతు ఇంటిల్లిపాది చేసే శ్రమ విలువ ను కూడా చేర్చి ఆ మొత్తానికి ఒకటిన్నర రెట్లు మద్దతు ధరగా నిర్ణయించవలసి వుంది. రైతు కోసం ఏదైనా చేస్తామంటారు గాని, స్వామినాథన్ కమిషన్ సిఫారసు యథాతథంగా ఇంత వరకు అమలు చేయలేక పోతున్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన సాగుచట్టాలను రద్దు అయ్యాయి. కానీ రైతులకు ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదు. వ్యవసాయాన్ని ఆదాయం వచ్చేలా తీర్చిదిద్దుతామన్న హామీ మేరకు నిర్ణయాలు తీసుకోవడం లేదు. మోడీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు దాటాయి. సాగుచట్టాలను రద్దు చేయాలని ఉద్యమిస్తే ,ఉద్యమ ఉధృతికి తాళలేక చివరికి వాటిని ఉపసంహరించుకొంటున్నట్టు మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ దేశానికి క్షమాపణలు చెప్పుకొన్నారు. ఏడాదిపాటు రైతులు ఉద్యమించడం వల్ల ఎందరో బలయ్యారు. దీనిపై కించిత్తు కూడా విచారం వ్యక్తం కాలేదు. ఈ సందర్భంగా మొత్తం 23 పంటలకు మద్దతు ధరల హామీ ఇస్తూ చట్టాన్ని చేయాలన్న అన్నదాతల అసలు డిమాండ్ ఇంత వరకు నెరవేరలేదు. దీనిపై చర్చలు జరిపి చట్టాన్ని తెస్తామని ఇచ్చిన హామీని ప్రధాని మోడీ ప్రభుత్వం మరిచిపోయింది. ఇతర అ బహుళజాతి కంపెనీలకూ ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. నిజానికి కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం అయ్యేది. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయా నికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకోవాలి.. సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇవ్వాలి. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయభూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసు కనుక అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. అయితే రైతులను ఓటు బ్యాంకుగా చూడడం అలవాటు చేసుకున్న పాలకులు వారిని దేశంలో ఆర్థికరంగంలో కీలకమైన వ్యక్తులుగా చూడడం లేదు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. అయితే అలాంటిదేమీ లేకపోగా కంటితుడుపు చర్యలతో కాలం నెట్టు కొస్తున్నారు. దేశంలోని రైతుల అందరి ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రధాని మోడీ చేసిన వాగ్దానం మరచిపోయారు. సంస్థాగత రుణాలు అందుబాటులో లేక, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దయాదాక్షిణ్యాల మీద ఆధార పడుతున్నందున రైతులు సాగు మీద సంపాదిస్తున్న దానికి, తీర్చవలసిన అప్పుకి లంకె కుదరడం లేదు. వ్యవసాయ ఆదాయానికి మించి అప్పులు పేరుకుపోడంతో వున్న ఎకరా, అర ఎకరా భూమిని అమ్ముకొని కౌలు రైతులుగానో, వ్యవసాయ కార్మికులుగానో మారి పోతున్న రైతులు దేశంలో ఎంతో మంది వున్నారు. ఆడపిల్ల పెళ్ళి చేయలేక ఉరి తాడును ఆశ్రయిస్తున్న వారున్నారు. రైతులకు ఇంత చేశాం, అంత చేశాం అని చెప్పుకొనే కేంద్ర ప్రభుత్వం 2020 ఆగస్టు నుంచి 2021 డిసెంబర్ వరకు దాదాపు ఏడాదిన్నర కాలం ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చరిత్రాత్మక మైన రైతు ఉద్యమం వల్ల రైతులకు గట్టిగా చేసిందేమీ లేదు. మూడు నల్ల చట్టాలను వారి ముందు ఉరి తాళ్ళ మాదిరిగా వేలాడ దీసి రెచ్చగొట్టి ఉద్యమంలోకి లాగిన తీరును దేశం ఇంకా మరచిపోలేదు. ఈ క్రమంలో మద్దతు ధరలు మరింతగా పెరగాలి. వ్యయసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలి. వారికి కావాలసిన వసతులను సమకూర్చి దేశంలో దీనిని అగ్రగామిగా నిలబెట్టాలి. అంతేకా కుండా... ఆదాయవనరుగా తీర్చిదిద్ది నిరుద్యోగాన్ని నిర్మూలించేలా చేయాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను మరింతగా ప్రోత్సహించాలి. అప్పుడే వ్యవసాయం బతికిబట్ట కలదు. తాజాగా చెరుకుకే కాకుండా మిగతా పంటలకు కూడా మద్దతు ధరలను పెంచాలి. వ్యవసాయానుబంధ రంగాల్లో పరిశ్రమలను ప్రోత్సహించి ఉపాధికి బాటవేయాలి. అలాగే ఈ రంగాలకు విరివిగా తక్కువ వడ్డీలకేరుణాలు ఇవ్వాలి. అప్పుడే వ్యవసాయరంగం కూడా పురోగించగలదు. నిరుద్యోగ సమస్యా తీరగలదు. దేశీయంగా వాణిజ్య పంటలకు ఎగుమతి ప్రోత్సాహకాలను కూడా అందించగలగాలి. బహుముఖంగా అభివృద్ధి చేస్తేనే అటు వ్యవసాయం పురోగమించగలదు. ఇటు నిరుద్యోగం మాసిపోగలదు.

# ఉత్కంఠకు తెర

మొదటిపేజీ తరువాయి..

పోరు లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వివాద రహితుడుగా అవకాశం ఇచ్చిందని, 40 ఏళ్లుగా పార్టీకి చేస్తున్న సేవను అధిష్టానం గుర్తించిందని తెలియజేశారు. ఇప్పటికే ఆశావాహుల్లో అనేక మంది పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరును జాతీయ నాయకత్వం ఖరారు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నారు. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు వెల్లడించారు. ఇక తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి, జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నికకు సంబంధించి ఆదివారం నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ కేంద్రమంత్రి శోభా కరండ్లజే సమక్షంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. రామచందర్‌రావు నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీ నారాయణ స్వీకరించనున్నారు. పార్టీ విధేయుడిగా, సౌమ్యుడిగా గుర్తింపు పొందిన రామచందర్ రావుకే సంఘ్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది. మంగళవారం రామచందర్ రావు పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఇదిలావుంటే గోషామహల్ ఎ÷-మెల్యే రాజాసింగ్ మరోమరు సంచలన ప్రకటన చేశారు. తెలంగాణలో భాజపా అధ్యక్షుడి నియామకంపై ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలి. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం. తెలంగాణలో భాజపా అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలి' అని రాజాసింగ్ పేర్కొన్నారు.

## పార్టీ అధ్యక్ష పదవి ఎంపికవేళ..

మొదటిపేజీ తరువాయి..

చేసుకుంది. బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి సోమవారం హైదరాబాద్‌లో అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వద్ద విలేకర్లతో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వెళ్లితే.. తనను అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాజా సింగ్ వివరించారు. కిషన్ రెడ్డికి లిఖిత పూర్వకంగానే లేఖ రాసినట్లు తెలిపారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కిషన్ రెడ్డికి చెప్పి.. లేఖ రాశానన్నారు. ఎమ్మెల్యేగా డిస్ క్వాలీఫై చేసేలా అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ పంపమని ఆయనతో పేర్కొన్నట్లు చెప్పారు. 2014 నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానన్నారు. తాను టెర్రరిస్టుల హిట్ లిస్ట్‌లో ఉన్నానని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకూడదని పార్టీలోని కొందరు పెద్ద నాయకులు కోరుకుంటున్నారని వివరించారు. అందుకు ఇక తాను బీజేపీలో కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. తనకు మద్దతు ఇస్తే.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటూ తన అనుచరులను కొందరు బెదిరించారని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తాను ముహూర్తం సైతం చూసుకున్నానని తెలిపారు. ఈ క్రమంలో రాజీనామా చేస్తూ..మీకో దండం.. మీ పార్టీకో దండమని బీజేపీ అగ్రనాయకత్వాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరో వైపు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. ఇప్పటికే ఆయన నామినేషన్ దాఖలు చేశారు. రామచందర్ రావు పేరును మంగళవారం ప్రకటించే అవకాశముంది. అదీకాక కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం తెలంగాణలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును ఎంపిక చేసినట్లు రాష్ట్ర నేతలకు ఈ సందర్భంగా అమిత్ షా సూచించినట్లు తెలుస్తోంది. ఆయన పేరును అధికారికంగా పార్టీ ఎన్నికల కమిటీ మంగళవారం ప్రకటించనుంది. ఇక మరో నామినేషన్ దాఖలైతే ఎన్నికలు అనివార్యమయ్యే పరిస్థితి ఏర్పడేది. కానీ నామినేషన్ దాఖలు చేసేందుకు తన అనుచర గణంలో పార్టీ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను లోపలికి అనుమతి ఇవ్వలేదు. దీంతో బీజేపీకి రాజాసింగ్ గుడ్ బై చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి తనను నామినేషన్ వెయ్యనివ్వలేదని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి వస్తే.. తన మద్దతుదారులను కొందరు బెదిరించారని, జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇవ్వకుండా బెదిరించారనర్నారు. పార్టీలో ఉంటారా? సస్పెండ్ చేయాలా? అని హెచ్చరించారని తెలిపారు. నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయనివ్వలేదన్నారు. నా నామినేషన్ పత్రంపై సంతకం చేసేందుకు పది మంది సిద్ధంగా ఉన్నారని.. కానీ, మద్దతుదారులను నామినేషన్‌పత్రంపై సంతకాలు చేయనివ్వలేదని విమర్శించారు. నా విషయంలో లక్షలాది మంది కార్యకర్తలు బాధపడుతున్నారన్నారు. రామచందర్‌రావుకు అధ్యక్ష పదవి ఇవ్వడంపై కార్యకర్తల్లో అసంతృప్తి ఉందన్నారు. 2014 నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నానన్నారు. బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి ఇవ్వాలో ముందే డిసైడ్ చేశారని, అన్నారు. ఆ పార్టీకి రాజీనామా చేసిన హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటానన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకుండా ఉండేందుకు బీజేపీ నాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు.



ఇంకోవైపు ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశమయ్యారు.

పార్టీకి రాజీనామా చేయడంపై మరోసారి ఆలోచించాలంటూ రాజాసింగ్‌కు బండి సంజయ్ సూచించారు. అయితే పార్టీకి రాజీనామా నిర్ణయం జరిగిపోయిందంటూ స్పష్టం చేశారు. దీనిపై పునరాలోచన లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కుండ బద్దలు కొట్టారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ క్రమశిక్షణారాహిత్యం పరాకాష్ఠకు చేరిందని తెలంగాణ బీజేపీ పార్టీ కీలక ప్రకటన చేసింది. రాజాసింగ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్ కు రాజీనామా లేఖ సమర్పించాలని, పార్టీకంటే ఎక్కువ ఎవరూ కాదని బీజేపీ పార్టీ పేర్కొంది. రాష్ట్ర పార్టీ అధ్యక్ష ఎన్నికలలో రాజాసింగ్ కూడా నామినేషన్ వేస్తానని పార్టీ కార్యాలయానికి వచ్చారని తెలిపింది. ఆ సమయంలో ఈ విషయమై జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్ రాజాసింగ్ చర్చించారు. ఇక రాజాసింగ్ కోరిక మేరకు నామినేషన్ పత్రాలు ఇచ్చి నామినేషన్ వేసుకునే అవకాశం ఇచ్చారని తెలిపింది. అలాగే రాష్ట్ర ఎన్నికల అధికార శోభా కరండ్లాజేకి 10 మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల మద్దతుతో నామినేషన్ ఫామ్ సమర్పించవలిసి ఉండగా, వారు కేవలం ముగ్గురు సభ్యుల సంతకాలతో ఉన్న ఫామ్ మాత్రమే సమర్పించి నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధన ప్రకారం.. రాష్ట్ర అధ్యక్షుని ఎన్నికలలో పోటీ చేయడానికి 10 మంది స్టేట్ కౌన్సిల్ సభ్యుల సంతకాలతో మరో ఫామ్ సమర్పించవలిసిందిగా శ్రీమతి శోభా కరండ్లాజే రాజాసింగ్ కోరారు. అయితే, రాజాసింగ్ నామినేషన్ కి మద్దతిచ్చే స్టేట్ కౌన్సిల్ సభ్యులు లేక చేతులెత్తేసి పార్టీ పోటీ చేయనివ్వట్లేదని అబద్దాలతో పార్టీపై అభాండాలు వేస్తున్నట్లు తెలిపింది. పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డికి సమర్పించిన రాజీనామా పత్రాన్ని ఆయన జాతీయ అధ్యక్షుడికి పంపించడం జరుగుతుందని తెలిపింది. గతంలో కూడా ఇలాంటి క్రమశిక్షణా రాహిత్య వ్యవహారాలతో సస్పెండ్ అయితే మళ్లీ పార్టీలోకి తీసుకున్నామని.. ప్రధానమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు వారి నియోజకవర్గానికి వచ్చినా సరే వారి కార్యక్రమాలకు హాజరుకాకుండా పార్టీ కంటే తానే సుప్రీం అన్నట్లుగా రాజాసింగ్ వ్యవహారం ఉందని పార్టీ తెలిపింది. మా పార్టీకి వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యం. పార్టీ క్రమశిక్షణను అనేకసార్లు రాజాసింగ్ ఉల్లంఘించినట్లు తెలిపింది. చివరకు ఈరోజు వారే రాజీనామా చేసారని పార్టీ ప్రకటించింది.

## నేటినుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

మొదటిపేజీ తరువాయి..

వస్తాయని తెలిపింది. జూలై 1నుంచి ఈ మార్పులు అమలు కానున్నాయని ఇప్పటికే ప్రకటించింది. తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి చేసిన రైల్వేశాఖ.. జూలై 1 నుంచి అమలులోకి తీసుకుని రావాలంటూ అన్ని జోన్‌ల మేనేజర్లకు సర్క్యులర్ జారీ చేసింది. దీంతో అర్ధరాత్రి 12గంటల నుంచి పెంచిన రైల్వే ఛార్జీలు అమలులోకి రానున్నాయి. సెకండ్ క్లాస్ ఆర్డినరీకి 500కి.మీ వరకు సాధారణ ఛార్జీలే ఉండనున్నాయి. 501 కి.మీ నుంచి 1500 కి.మీ వరకు టికెట్‌పై రూ.5; 201 కి.మీ నుంచి 2500 కి.మీ వరకు టికెట్‌పై రూ.10; 2501 నుంచి 3వేల కి.మీ వరకు టికెట్‌పై రూ.15 చొప్పున పెంచారు. ఆర్డినరీ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ఆర్డినరీ టికెట్లపై కి.మీకు అరపైసా చొప్పున పెంచగా.. మెయిల్/ఎక్స్‌ప్రెస్ (నాన్ ఏసీ) రైళ్లలో టికెట్లపై నాన్ ఏసీ ఫస్ట్, సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్ టికెట్లపై కి.మీకు ఒక పైసా చొప్పున పెంచారు. అలాగే, అన్ని రకాల రైళ్లలో ఏసీ అన్ని తరగతులకు కి.మీకు 2పైసలు చొప్పున పెంచుతున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీల్లో మాత్రం మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఇప్పటికే రిజర్వేషన్ చేసిన టికెట్లకు పెంచిన ఛార్జీలు అమలు కావని తెలిపింది.

## డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు?

మొదటిపేజీ తరువాయి..

రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు సీఎం పగ్గాలు కట్టబెట్టబోతున్నారని చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. రాజధాని బెంగళూరులో మీడియా ఈ అంశంపై ప్రశ్నించడంతో ఆయన సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రి మార్పు అంశం పార్టీ హైకమాండ్ చేతిలో ఉందని, పార్టీ హైకమాండ్‌లో ఏం జరుగుతుందనే విషయాన్ని ఏ ఒక్కరూ బయటికి చెప్పరని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఈ విషయంలో చర్య తీసుకునే హక్కు హైకమాండ్‌కు మాత్రమే ఉందని, కాబట్టి విషయాన్ని హైకమాండ్‌కే వదిలేద్దామని చెప్పారు. దీనిపై ఎవరూ అనవసరమైన సమస్యలు సృష్టించవద్దని ఆయన కోరారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు వార్తలు నిజమేనా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఖర్గే పైవిధంగా స్పందించారు. డీకే శివకుమార్ కర్ణాటక సీఎం కాబోతున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్‌ఏ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం అదే విషయం చెప్పడంచర్చనీయాంశంగా మారింది. మరో రెండుమూడు నెలల్లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందని హుస్సేన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసని.. ప్రస్తుతం హైకమాండ్ శివకుమార్ గురించే యోచిస్తోందని అన్నారు. డీకే శివకుమార్‌కు అత్యంత సన్నిహితుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఉచిత బస్సు పొందిన 191 కోట్ల మంది మహిళలు

మొదటిపేజీ తరువాయి..

విలువ రూ.6,300 కోట్లు ఉంటుందని మంత్రి తెలిపారు. ముషీరాబాద్‌లో పదవీవిరమణ పొందుతున్న 14 మంది ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవల్ని కొనియాడారు. అంతకుముందు అధునాతన టెక్నాలజీ ద్వారా ఆర్టీసీ అమలు చేస్తోన్న డిజిటల్ పేమెంట్స్ అమలును మంత్రి పొన్నం పరిశీలించారు. రవాణా శాఖ చెక్‌పోస్టుల మూసివేత అంశం కేంద్రం ప్రతిపాదనలో ఉందని, దానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఈవీ పాలసీ తీసుకొచ్చిందని, రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌లో మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టులు సాంకేతికంగా అమలు చేసేలా మార్పులు చేస్తున్నామని చెప్పారు. ఆర్టీసీలో అనేక సంస్కరణలు, ఆర్టీసీ ఉద్యోగులకు సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ పాత బకాయిలు చెల్లిస్తూ, నూతన నియామకాలు చేపట్టామని, కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని వివరించారు.

## అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

మొదటిపేజీ తరువాయి..

ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్ట్‌ల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్ట్‌ల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసిది' అంటూ÷ర్ అయ్యారు. శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్ ÷ర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు.



కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎ ల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సోమవారంకాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

# ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ పరిశ్రమ వద్ద ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు పలువురు కార్మికులు ఇంకా పరిశ్రమలోనే చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో పరిశ్రమలోకి చొచ్చుకెళ్లేందుకు కార్మికుల కుటుంబాలు యత్నించాయి. తమ వారి ఆచూకీ తెలపాలంటూ బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. వారిని పరిశ్రమలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఆ క్రమంలో పోలీసులు, కుటుంబ సభ్యుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఘటన స్థలి వద్ద కుటుంబాల రోదనలు మిన్నంటాయి. మరోవైపు మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని




అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. అయితే గాయపడి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. మరోవైపు.. ఈ పరిశ్రమ వద్ద భారీగా పోలీసులు మోహరించారు.ఈ ఘటనపై ప్రధాని మోదీతోపాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారుఈ ఘటనలో పలువురు కార్మికులు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. రసాయనిక పరిశ్రమలో రియాక్టర్ పేలి కార్మికులు మృతిచెందడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే పీఎంఆర్ఎఫ్ ఫండ్ నుంచి మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రధాని మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డిలో ఒక కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మృతుల బంధువులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 ఎక్స్ గ్రేషియా అందిస్తాము' అని ప్రధాని మోదీ ప్రకటించారు. ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించిన వెంటనే వివరాలు ఆరా తీసారు. క్షతగాత్రులకు సత్వర వైద్యం అందించాలని సిఎం ఆదేశించారు.

# బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం

మొదటిపేజీ తరువాయి..

అధ్యయనం, రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలకు అన్ని అనుమతులు, పర్యావరణ ప్రభావంపై అంచనా వేసిన తర్వాతే ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతివ్వడానికి సాధ్యమవుతుందని నిపుణుల కమిటీ తేల్చి చెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది. సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటీ అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది. కాగా, ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి చాలా ఫిర్యాదులు అందాయి. ఈ ప్రాజెక్టును మొదటి నుంచి తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. వెంటనే ఈ ప్రాజెక్టును ఆపాలని కేంద్రానికి ఫిర్యాదులు చేసింది. ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఏపీ పంపిన ప్రతిపాదనలను కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ పరిశీలించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన కమిటీ.. అనుమతులు ఇవ్వడానికి తిరస్కరించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు ఇవ్వాలంటే గోదావరి ట్రిబ్యునల్ తీర్పు పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేసింది. ప్రాజెక్ట్ పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించడం తప్పనిసరని పేర్కొంది. బనకచర్ల ప్రాజెక్ట్ గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమంటూ అనేక ఫిర్యాదులు వచ్చాయని కమిటీ వెల్లడించింది.



**CHANGE OF NAME**

I, SWARNALATHA (Old Name), R/O 1-68, Pulukurthy, Damera Mandal, Hanumakonda Dist, T.S. here by declare that, I have Changed my name as GANNU SWARNALATHA (New Name).

**CHANGE OF NAME**

I, GANNU SATHISH (Old Name), R/O 1-68, Pulukurthy, Damera Mandal, Hanumakonda Dist, T.S. here by declare that, I have Changed my name as GANNU SATHISH KUMAR (New Name).

# క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి





**బెల్లంపల్లి,జూన్ 30(ప్రజాజ్యోతి) :** క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకొని ముందుకు సాగాలని ప్రముఖ వైద్యులు జగదీష్ నాయుడు అన్నారు. బెల్లంపల్లిలోని శ్రీ మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీలో ఆదివారం రోజు మంచిర్యాల జిల్లా అండర్16, అండర్ 19 క్రికెట్ ఎంపిక పోటీలు జరిగాయి. ఈ ఎంపిక పోటీలను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీష్ నాయుడు క్రీడాకారులు ఆటలతో పాటు చదువులో కూడా ముందుండాలని కోరారు. జిల్లా నలు మూలల నుండి 100 మంది క్రీడాకారులు ఈ ఎంపిక పోటీలకు హాజరయ్యారు. వీరికి ప్రముఖ న్యాయవాది నల్లుల సంగీత భోజన సదుపాయం కల్పించారు. న్యాయవాది సంగీతతో పాటు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా ఇన్చార్జి నర్సింగ్, అల్లం వెంకటేశ్వర్లు, కోచ్ లు జాడి శేఖర్ గౌతమ్ ఒకేషనల్ ప్రిన్సిపాల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు నిర్మల్, ఆదిలాబాద్, ఆర్మూర్, నిజామాబాద్చె, ల్లంపల్లిలో జరిగే టోర్నమెంటుల్లో పాల్గొం టారని జిల్లా కోఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు తెలిపారు. వీరికి బెల్లంపల్లిలో నాలుగు రోజులపాటు క్యాంపు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# గురుకులంలో స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు



**బెల్లంపల్లి, జూన్ 30(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట గురుకుల పాఠశాల, కళాశాలలో స్టూడెంట్స్ అకాడమిక్ యాక్టివిటీలో భాగంగా సోమవారం స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఊటూరి సంతోష్ కుమార్ మాట్లాడుతూ కెప్టెన్ ,వైస్ కెప్టెన్ ఎన్నిక కొరకు ప్రజా పద్ధతిలో ఎన్నికలు నిర్వహణ కోసం విద్యార్థులు ఎవరికైతే ఆసక్తి కలిగి ఉన్నారో ఆ విద్యార్థులు నామినేషన్ వేసి పోటీ చేస్తున్నారని అన్నారు. నామినేషన్ చేసిన ప్రతి విద్యార్థి తమ యొక్క హామీలను పాఠశాల కళాశాలలో వనరులను సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలో బోధన మరియు బోధనేతర విషయాలలో ఎలా ఉండాలో ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులకు వివరించారు. ఈ స్కూల్ ఎన్నికలలో కెప్టెన్ నలుగురు వైస్ కెప్టెన్ నలుగురు పోటీ చేశారు. వారికి తగిన చిహ్నాలను కేటాయించడం జరిగినది. రిటర్నింగ్ ఆఫీసర్ నామినేషన్ స్వీకరణ, తిరస్కరణ చేశారు. ఎన్నికల నిర్వహణ కోసం ప్రిసైడింగ్ ఆఫీసర్, పోలింగ్ ఆఫీసర్, పోలింగ్ బూత్ ఏజెంట్లను, మరియు మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశారు. ఓటింగ్ వేసిన విద్యార్థులకు చూపుడువేలు పైన సిరా గుర్తును వేశారు. పాఠశాలలోని విద్యార్థులు తమ యొక్క ఓటు హక్కును వంద శాతంవినియోగించుకున్నారు. ఈ విధంగా విద్యార్థులు సక్రమంగా ఓటు వేసే విధంగా విధులు నిర్వహించారు. విద్యార్థులు ఏజెంట్లుగా ఉండి బ్యాలెట్ పత్రాలను చక్కగా జాగ్రత్త పరిచారు. ఈ పోలింగ్ లో భాగంగా త్రీ టౌన్ తాళ్ల గురజాల ఎస్సై రమేష్, ఏఎస్ఐ అలీ విచ్చేసి ఓటింగ్ సరళిని చూసి తగిన సూచనలను విద్యార్థులకు ఇచ్చారు. విద్యార్థులు ప్రజాస్వామిక పద్ధతిలో నిర్వహించిన విధానానికి ఎస్సై, ఏఎస్ఐ అభినందించారు. అనంతరం ఓట్లను లెక్కించారు. దానిలో గెలిచిన కెప్టెను, వైస్ కెప్టెన్ ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రమేష్, పి నరేందర్, ఎ .శైలజ, ఎల్ శ్రీనివాస్, ఎస్ మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించిన పోలీస్ కమీషనర్

**బెల్లంపల్లి, జూన్ 30(ప్రజాజ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐకె.వెంకటేశ్వర్ రావు, ఎన్.చంద్రశేఖర్, ఎం. అంజయ్య ఆర్ఐ లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా



విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్పూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష

**శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వినతిపత్రం అందచేసిన బట్వాన్ పల్లి గ్రామ ప్రజలు






**బెల్లంపల్లి, జూన్ 30(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సోమవారం రోజున ప్రజావాణిలో వినతిపత్రం అందచేసిన గ్రామ ప్రజలు. ప్రధానమైన సమస్యలు గ్రామంలో తరతరాలుగా అన్ని రకాల పండుగలు, గ్రామ సమస్యలపై చర్చలకు వాడుతున్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ముందు గల భూమి కబ్జాకు గురైనందున అట్టి భూమిని కబ్జా నుండి స్వాధీనం చేసుకుని మళ్లీ గ్రామ అవసరాలకు కేటాయించాలి. తాళ్లగురిజాల నుండి బట్వాన్ పల్లికి వచ్చే రహదారికి ఇరువైపుల దట్టమైన ముళ్ల చెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నందున ఆ ముళ్ల చెట్లను తొలగించాలి.గ్రామంలో వీధిలైట్లు, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేనందున ప్రజలు ప్రమాదాలకు, అనారోగ్యానికి గురవుతున్నందున వాటిని సక్రమంగా నిర్వహించాలి. గ్రామంలో పిచ్చికుక్కల బెడత ఎక్కువై ప్రజలపైన దాడులు చేస్తున్నందున వాటి బెడతను శాశ్వతంగా తొలగించాలి. గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి. వ్యవసాయ సీజన్ మొదలైనందున రోడ్లపై కేజీ వీల్స్ తిరగకుండా చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో పంజాల శ్రీనివాస్ గౌడ్, సదువుల వెంకటరమణ, గోమాస వినోద్ కుమార్, దుర్గం హరికృష్ణ, రత్నం జనార్దన్, రత్నం మల్లేష్, సెల్వటికారి రాజేంద్రప్రసాద్, చల్లూరి వెంకటేష్, చల్లూరి రాజ్ కుమార్, పాగిడి మోహన్, పాగిడి శ్రీకాంత్, దుర్గం రాజేష్, దుర్గం ప్రసాద్, గోమాస వెంకటరమణ, గోమాస వీర్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలి



**దండేపల్లి, జూన్ 30 ప్రజాజ్యోతి :** సమాజ సేవలో విశ్రాంత ఉద్యోగులు భాగస్వాములు కావాలని రిటైర్డ్ సిఈఓ బోడ కుంటి రామ్ కిషన్ అన్నారు. దండేపల్లి మండలం నెలకి వెంకటాపూర్ సహకార సం ఘం కార్యదర్శి సింగతి కిషన్ పదవి విరమణ పొం దిన సందర్భంగా దండేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం కార్యాలయంలో సోమవారం విశ్రాంత ఉద్యోగులు స్నేహితులు గ్రామస్తులు పూలమాలలు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37 సంవత్సరాల పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి రైతుల మన్ననలు పొందాడని అన్నారు. రైతుల సంక్షేమానికి అందుబాటులో ఉంటూ విధులు నిర్వర్తించాడని పదవి విరమణ ఉద్యోగులకు సహజమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు అక్కల చంద్రమౌళి,సత్యనారాయణ ఉపాధ్యాయుడు, లచ్చన్న, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కొట్టే తిరుపతి, గోపతి శ్రీనివాస్ ఎనగందుల సత్యం, అక్కల సతీష్ సహకార సంఘం సిబ్బంది వెంకటేష్ రవి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జి మంత్రిగా సీతక్కనే కొనసాగించాలి....!

**పర్ధాన్ సమాజ్, తుడుం దెబ్బ కమిటీ నేతల డిమాండ్...**



**బజార్ హత్నూర్ ప్రజాజ్యోతి జూన్ 30 :** ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇంచార్జి మంత్రిగా ధనసరి సీతక్కనే యధావిధిగా కొనసాగించాలని, పర్ధన్ సమాజ్, తుడుం దెబ్బ కమిటీ నేతలు డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా వెనుక బడిన జిల్లా ఆదివాసులు ఎక్కువగా ఉన్న ప్రాంతం కాబట్టి ఈ ప్రాంతంలో ఆదివాసుల యొక్క సంస్కృతి సాంప్రదాయాలు ఒక ఆదివాసి బిడ్డగా మంత్రి ఉన్నటువంటి సీతక్క ఈ ప్రాంతం యొక్క సమస్యలు ఈ ప్రాంతంలో తిరుగుతూ ఆది వాసి మహిళా రాజకీయాల్లో జిల్లా ఇన్చార్జి మంత్రిగా ధనసరి సీతక్క అన్ని వర్గాల ప్రజలతో మమేకమై వారి మన్ననలు పొందుతు ఉంటూ వాళ్ళ యొక్క సమస్యలు తెలుసుకుంటూ వాళ్ళ సమస్యలు పరిష్కరించేటు వంటి నాయకురాలు మంత్రి వర్యులు సీతక్క ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జిగా ఇస్తే ఆదివాసి 9 తెగలతో పాటు ఇతర వర్గాలు కూడా ఈ ప్రాంతంలో ఆదివాసుల అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది వాళ్ళ ఆదివాసులతో పాటు ఇతర వర్గాలు కూడా అభివృద్ధి చెందే అవకాశాలు ఉంటాయి కాబట్టి ఆదివాసుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు విజ్ఞప్తి చేస్తూ సీతక్కనే మంత్రివర్యులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా సీతక్క నియమించాలని కోరుచు న్నాము. ముఖ్యంగా ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలతో పాటు ఆదివాసి చట్టాలు,హక్కులు, సమస్యలపై పూర్తిగా అవగాహన ఉండి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తూ ఉన్నారని పేర్కొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా సీతక్కను మార్చడం ఆదివాసులను అవమానపరచడమే అవుతుందన్నారు. అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధిని ప్రభుత్వం కోరుకుంటే సీతక్కను తిరిగి జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా నియమించాలన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 30 ప్రజాజ్యోతి :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు రెబ్బెన మండలం పర్స నంబాలకు చెందిన అదే మాధవ్ తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం వై.ఎస్.ఆర్.కాలనీకి చెందిన గౌరోజు శోభ తాను సాగు చేస్తున్న భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నందున తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు ఆసిఫాబాద్ పట్టణంలోని సందీప్ నగర్ కు చెందిన సోమ శంకర్ తనకు మండలంలోని సామెల శివారులో గల భూమికి నూతన పట్టా పాస్ పుస్తకం జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణం బజార్ వాడికి చెందిన కాంబ్లే నీలాబాయి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం ఈజ్గాం గ్రామానికి చెందిన గోలేటి శ్రీనివాస్ తన కుమారుడికి గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండలం కనికి గ్రామానికి చెందిన బర్ల శంకరక్క తన పేరిట ఉన్న పట్టా భూమికి తెలంగాణ పాసుపుస్తకం జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

జైనూర్ మండలం కొండిబగూడ గ్రామానికి చెందిన సోన్ కాంబ్లే సునీత తాను బి.ఎస్ సి., బి.ఈడి. చదివినానని, తనకు జిల్లాలో తన అరతకు తగ్గ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం గౌరీ గ్రామానికి చెందిన తాగ్రే రవిత తన భర్తకు ఆరోగ్యం బాగు లేనందున ఆర్థికంగా ఎలాంటి ఆధారం లేదని, తనకు ఏదైనా వసతి గృహంలో ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు అర్జీదారులు పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహంలో ప్రవేశాలు ప్రారంభం

**దండేపల్లి, జూన్ 30 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని బీసీ వసతి వసతి గృహంలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని బీసీ హాస్టల్ వార్డెన్ మనోజ్ సోమవారం ఒక తెలిపారు. బీసీ హాస్టల్లో 3 నుంచి పదో తరగతి వరకు 85 సీట్లు విద్యార్థులకు మంచి విద్యతో పాటు ప్రభుత్వ మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని, ఆసక్తిగల తల్లిదండ్రులు వారి పిల్లలను బీసీ హాస్టల్లో చేర్పించాలని కోరారు. దుస్తులు పుస్తకాలు ఉచితంగా అందిస్తామన్నారు. బీసీ విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సేవకు సంతృప్తి, కృషికి గుర్తింపు

**– పదవీ విరమణ పొందిన ఎస్ఐకి జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల చేతుల మీదుగా సన్మానం**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 30, (ప్రజాజ్యోతి) :** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం బైంసా టౌన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న యండి.గౌస్ పదవి విరమణ సందర్భంగా డా:జి. జానకి షర్మిల సన్మానించారు. పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు అంకిత భావం తో పని చేసి అహర్నిశలు శ్రమించి, సేవలు అందించి, పదవి విరమణ చేయడం అభినందనీయమన్నారు. వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా,ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి ,నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్, ఏవో యూనస్ అలీ, ఆర్ ఐలురామ్ నిరంజన్ రావ్, శేఖర్, రమేష్,రామకృష్ణ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలి

**– జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**




**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 30 ప్రజాజ్యోతి :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం తో కలిసి ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సేవల కొరకు వచ్చే ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు అనంతరం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను హౌసింగ్ పి. డి. వేణుగోపాల్ తో కలిసి పరిశీలించారు. నమూనా ఇందిరమ్మ ఇంటిని త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు చూపించి ఇదే నమూనాలో ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా అవగాహన కల్పించాలని మండలానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా ప్రారంభించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తుందని, త్వరగా గ్రౌండింగ్ చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రంలోని రెబ్బెన ఆగ్రో సీడ్స్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసి స్టాకు రిజిస్టర్ లను పరిశీలించారు. రైతులకు సాగుకు సరిపడా యూరియా నిల్వలను సీజన్ ను బట్టి అందుబాటులో ఉంచాలని కొనుగోలు చేసిన రైతులకు రసీదులు జారీ చేయాలని యూరియా కొరత లేకుండా చూడాలని అధిక ధరలకు విక్రయించినట్లయితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలను సందర్శించి వంటశాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలను త్రాగునీరు విద్యుత్ మూత్రశాలలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు ఉపాధ్యాయులు సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారికి అందుతున్న సౌకర్యాలు విద్యాబోధన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో తహసిల్దార్ సూర్యప్రకాష్, మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**లక్ష్మణ చాంద, జూన్ 30 (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ ఇళ్ల కోసం పేదలు ఎలాంటి ఆందోళన చెందవద్దని అర్హులైన వారికి ప్రజా ప్రభుత్వం తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్ అన్నారు. సోమవారం రోజున మండలంలోని బోరిగాం తండా గ్రామంలో రాథోడ్ మారోని ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ ధరావత్ ప్రేమ్ దాస్, పంచాయతీ సెక్రెటరీ రజిని, మాజీ సర్పంచ్ మాదస్తు భీమన్న, మాజీ ఉపసర్పంచ్ రాజన్న, రాజు, రాము, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# మస్కాపూర్ హై స్కూల్‌లో బాలశక్తి కార్యక్రమం



**ఖానాపూర్ జోన్ 30(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ హైస్కూల్ లో సోమవారం బాలశక్తి కార్యక్రమం ను నిర్వహించారు. ఖానాపూర్ హెల్త్ సూపర్వైజర్ సరస్వతి పాఠశాలలోని 6 నుంచి 10 తరగతుల బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎదిగే సమయములో ఆరోగ్యంగా ఉండాలని,మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు. బాలికలు రక్తహీనత బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, ఆరోగ్య సిబ్బంది యోచన,రజిత,ఆశా వర్కర్లు ,మల్లీశ్వరి,సునీత,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగరం అంటే ఇదేనా?




**దేవరకద్ర జూన్ 30 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో భాగ్యనగరం అంటే ఇదేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొందరు పత్రికా విలేకరులు దేవరకద్ర మున్సిపాలిటీ భాగ్యనగరం దిశగా మారుతుందని ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపడం ఇది ఎంతవరకు సమంజసం అని ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు అలాగే కొత్త కాలనీలో మురికి నీరు అలాగే ఉన్నా కూడా ఇదేనా దేవరకద్ర భాగ్య నగరం అని ఆ ప్రాంత ప్రజలు అంటున్నారు. ఆలు లేదు సొల్లు లేదు అల్లుడి పేరు గోవింద అన్నట్లు దేవరకద్ర మున్సిపాలిటీ భాగ్యనగరం గా అవుతుందని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటుగా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా చేసి చూపించాలని ప్రజలు అంటున్నారు. ఇలాంటి గాలి మాటలు మస్తుగా విన్నామని ప్రజలు ప్రజలు విమర్శిస్తున్నారు. గాలి మాటలు చెప్పకుండా అభివృద్ధి చేస్తే అప్పుడు మేము నమ్ముతామని ప్రజలు అంటున్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

– మండల విద్యాధికారి జి సురేష్



**మల్దకల్ జూన్30(ప్రజాజ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రము లోని మండల ప్రాథమిక పాఠశాల మల్దకల్ నందు పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు శివన్న ఉద్యోగ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జి సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది అని తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని, పదవీ విరమణ తరువాత ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగుళాంబ గద్వాల జిల్లా ఏ సి జి ఈ శ్రీనివాసులు, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు రిజ్వాన, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు జరీనా, లక్ష్మి, బజారన్న, మునెప్ప, ఈశ్వరీబాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు

# ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

– బిజెపి నాయకులు డిమాండ్




**దేవరకద్ర జూన్ 30 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ సోమవారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ దేవరకద్ర మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు "కృష్ణంరాజు" అధ్యక్షతన రైతు సమస్యలపై తాసిల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి దేవరకద్ర మండల తహసిల్దార్ కృష్ణయ్యకు వినతి పత్రం సమర్పించినరు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రైతు భరోసా పథకం కింద రైతులకు 1వ విడత మాత్రమే రైతు భరోసా ఇవ్వడం జరిగింది. అని వారు చెప్పారు. ఇంకా రెండు విడతలు రైతు భరోసా నిధులు రైతు ఖాతాలో జమ చేయాలి అని వారు కోరారు. రైతులకు సన్న వడ్లకి క్వీ%శీ%టాలుకు 500/- రూపాయలు బోనస్ వెంటనే వారి ఖాతాలో జమ చేయాలి అని వారి కోరారు. రెండు లక్షల రుణమాఫీ కొందరికి మాత్రమే జరిగింది. మిగతా రైతులకు కూడా రుణమాఫీ వెంటనే అమలు చేయాలి అని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట నాయకులు, యజ్ఞం భూపాల్ రెడ్డి నారాయణ రెడ్డి , దేవన్న సాగర్ , రాచాల రాజు, కొండ వెంకటేశ్వర రెడ్డి, విద్యాసాగర్, సత్యనారాయణ, నాగిరెడ్డి, అప్పి అంజన్ కుమార్, కుమ్మరి శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్, దొడ్ల శ్రీనివాసులు, అమరేందర్ రెడ్డి, మహేష్, వాకిటి ఆంజనేయులు, రమేష్, అరవిందు, బాలరాజు ఆంజనేయులు, నరహరి, గోపాల్, నరేష్, గోవిందు, యాదయ్య, తదితరులు కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై పోలీసు అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలి

– సమస్యలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారి
– సోమవారం ప్రజావాణిలో 14 ఫిర్యాదుల స్వీకరణ
– జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి, జూన్ 30 (ప్రజా జ్యోతి):** ప్రతి సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 14 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కు ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజావాణిలో మొత్తం 14 ఫిర్యాదుల్లో 8 భూతగాదాల ఫిర్యాదులు, 4 కుటుంబ తగదాల ఫిర్యాదులు, 2 పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని తెలిపారు.

# పదవి విరమణ

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 30:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కేంద్రంలో 10వ బెటాలిలో పదవి విరమణ కార్యక్రమం, 1990లో కానిస్టేబుల్ గా ఉద్యోగంలో భర్తీ అయ్యి అంచలంచెలుగా ఎదిగి రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ హోదాలో కమతం శ్రీనివాసులు సోమవారం పదవి విరమణ పొందడం జరిగింది. బెటాలియన్ కమాండెంట్ ఎం జయరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆర్ ఎస్ ఐ కమతం శ్రీనివాసులు తన 30 సంవత్సరాల సర్వీసులో ఎన్నో కఠినమైన ఉద్యోగాలు చేసి ఉన్నత అధికారుల మన్ననలు పొందారు. తన సర్వీసులో ఉత్తమమైన ప్రదర్శనకు గాను ఎన్నో అవార్డులు, రివార్డులు కూడా పొందడం జరిగింది. అదేవిధంగా సోమవారంబంగి అశోక్ బాబు కుక్ పదవి విరమణ పొందడం జరిగింది. గత 30 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ విశిష్ట సేవలనుఅందించినందుకు గాను బెటాలియన్ కమాండెంట్ ఎం, జయరాజు వారిరువురికి శాలువా, పూలమాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీనివాసులు, నరేందర్ రెడ్డి, ఆర్ ఎస్ ఐ లు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# కన్న తల్లిపై కనికరం చూపని కసాయి కొడుకులు

– తిండి పెట్టడం లేదని జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసిన తల్లి



**గద్వాల జూన్30(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నేటి సమాజంలో బంధాలు, బంధుత్వాలు, విలువలకు కాలం చెల్లిపోయినట్టు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితులు, చోటు చేసుకుంటున్న ఘటనలు, దృశ్యాలు ఇందుకు అద్దం పడుతున్నాయి. ఆస్తి కోసం అన్నదమ్ములు, అక్కాచెల్లెల్లు అనే తేడా లేకుండా గొడవలకు పోవడం, చంపుకోవడం, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేయడం లేదా ఒంటిరిని చేసి వెళ్లిపోవడం వంటి హృదయ విదారక దృశ్యాలు ప్రస్తుత సమాజంలో చాలానే వెలుగు చూశాయి. వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు నాలుగు మెతుకులు పెట్టేందుకు పిల్లలకు మనసు రావడం లేదు. తిండి పెట్టడానికి వంతులు పెట్టుకుంటున్నారు. లేదంటే పేరెంట్స్‌ను ఇంట్లోంచి గెంటేసి మానవత్వాన్ని మంటగలుపుతున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగుచూసింది. నలుగురు కొడుకులున్న ఓ తల్లి ఒంటరైది ముగ్గురు తనయులు ఒక్కొక్కరు 39 గంటల భూమిని తల్లి నుండి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆ తర్వాత ఆ తల్లికి ముద్ద అన్నం పెట్టడం మానేశారు. తల్లిని చూసుకోవాలని పెద్దలు పంచాయితీ చెప్పగా అన్నం పెట్టడం చేతకాదని ఒక్కొక్కరు 50 వేల రూపాయలు ఇస్తామన్నారు. కానీ తనకి పైసలు ఏమి వద్దు ఒక్క ముద్ద అన్నం పెడితే చాలు అని ఆ తల్లి వేడుకొంది. అయినా కుమారులు కనుకరించలేదు. చివరికి చిన్న కుమారుడు దగ్గరకు వెళ్లగా ఆయన సంవత్సరం పాటు తిండి పెట్టాడు కానీ, ఉన్న ఆస్తిని ముగ్గురు కుమారులకు మాత్రమే చేయించింది. చిన్న కుమారునికి చేయలేదు. కొంతకాలానికి చిన్న కుమారుడు కూడా ఆస్తి ముగ్గురు తినేటప్పుడు నేను కూడా ఎందుకు ఇప్పుడు తల్లిని చూడాలని ఆలోచనతో బయటికి పంపాడు. దీంతో దిక్కుతోచని స్థితిలో అ కన్నతల్లి సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు కన్న కొడుకుల తిండి పెట్టడం లేదని ఫిర్యాదు చేసింది. నా నుండి తీసుకున్న భూమిని తిరిగి నాకు రిజిస్ట్రేషన్ చేయించాలని వేడుకుంది.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్30:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 30 (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 87 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్యాయం.. వేడుక చూస్తున్న అధికారులు..!

– అక్రమ డిప్యూటేషన్‌ను ఎత్తివేయాలి
– ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్



**వనపర్తి ప్రతినిధి, జూన్ 30 (ప్రజా జ్యోతి):** అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి వీపనగండ్ల ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఆంగ్ల అధ్యాపకునితో ఆర్థిక లావాదేవీలు జరిపి వనపర్తికి బదిలీ చేశారని, విద్యార్థులకు అన్యాయం చేశారని ఆరోపిస్తూ అఖిలపక్ష ఐక్యవేదిక అధ్వర్యంలో సతీష్ యాదవ్ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ సిపిఎం నాయకులు బాల్ రెడ్డి మాట్లాడుతూ వీపనగండ్ల గ్రామంలోని బాలిక, బాలుర ప్రభుత్వ పాఠశాలల్లో కలిపి ఒక్కరే ఆంగ్ల మాధ్యమం అధ్యాపకుడుగా ఉన్నాడని, అతన్ని ఐదు మంది ఆంగ్ల అధ్యాపకులు ఉన్న వనపర్తి బాలుర పాఠశాలకు ఎలా పంపుతారని ప్రశ్నించారు. ఈ అక్రమ డిప్యూటేషన్ ను ఎత్తివేయకుంటే వనపర్తిలోని ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీలు విద్యార్థి సంఘాలు ఏకమై ఉద్యమం చేస్తుందని, అతను ఇప్పటికీ వనపర్తి లో 18 సంవత్సరాలు పనిచేశాడని తెలిపారు. రాజకీయ పార్టీలతో రాజకీయాలు చేస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉండడని, ఎట్టి పరిస్థితులలో వనపర్తికి అతను వద్దని వనపర్తి ప్రజలు ఘంటాపదంగా చెప్తున్నారనీ అన్నారు. కావున మంత్రి, జిల్లా కలెక్టర్, వనపర్తి ఎమ్మెల్యే, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారనీ వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఎం నాయకులు బాల్ రెడ్డి, దేవేందర్, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, టిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య, ఐక్యవేదిక పట్టణ అధ్యక్షుడు రామస్వామి, కురుమూర్తి, రవి, ఇటుకూరి రంజిత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన మహాదానం..



**దేవరకద్ర జూన్ 30 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక ఈశ్వర స్వామి ఆలయంలో భక్తులకు సోమవారము అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన రైల్వే స్టేషన్ వీరేష్ శెట్టి కవిత దంపతులు ఆలయ ప్రాంగణంలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ప్రతి వారము ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆ నవాయితీగా వస్తున్నది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు నాగభూషణం ఆలయ కమిటీ బృందము సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవాతత్వాన్ని చాటుకున్న రైతు బిడ్డ



**గద్వాల జూన్ 30(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రైతు భరోసా పథకం ద్వారా జమైన రూ.95,400 రూపాయలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేసిన గోరంట్ల లక్ష్మికాంతా రెడ్డిని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అభినందించారు. సోమవారం కలెక్టర్ ఐడీఓసీ సమావేశం హాల్ నందు వడ్డేపల్లి మండలం కోయిల దిన్నె గ్రామానికి చెందిన గోరంట్ల లక్ష్మికాంతా రెడ్డి రైతు, విశ్రాంత ఉపాధ్యాయులుగా, సమాజ సేవకు అంకితమై ఉన్న ఆయన, ప్రజా సంక్షేమాన్ని తన జీవిత లక్ష్యంగా మార్చుకున్నారని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా తన బ్యాంక్ ఖాతాలో జమ అయిన రూ.95,400 మొత్తాన్ని పూర్తి విరాళంగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేయడం జరిగిందని తెలిపారు. ఆయన చేసిన విరాళం, కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, సహృదయతకు, బాధ్యతాయుతమైన పౌరసత్వానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను తిరిగి సమాజానికి అందించాలన్న దృక్పథం ప్రతిఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.

# ప్రజావాణికి 67దరఖాస్తులు




**గద్వాల జూన్ 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 67 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ్ రావులతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువు కాల్వల మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలి





**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**

**బయ్యారం, జూన్ 30. ప్రజా జ్యోతి :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం పెద్ద చెరువు కాలువల మరమ్మతు విషయంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య,సిపిఎం మండల కార్యదర్శి నంబూరి మధు విమర్శించారు.మండలంలోని బయ్యారం పెద్ద చెరువు కాలువలను రైతులతో కలిసి కోటగడ్డ సమీపంలో తునికి కాల్వను సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతూ కాల్వలకు గండ్లు పడి కాల్వలలో పిచ్చి చెట్లు గడ్డి పెరిగి నీళ్ళు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు.వర్షాలకు ముందే గండ్లు పూడ్చాల్సిన బాధ్యతను అధికారులు విస్మరించారని,ఇప్పుడు వర్షాలు పడటంతో కాలువలలో నిలువెత్తు పిచ్చి చెట్లు,గడ్డి పెరిగి కాలువలు అడవిలా తయారయ్యాయని అన్నారు. రైతులు,రైతు సంఘాల నాయకులు కాలువల మరమ్మతుల విషయమై పదే పదే అధికారులను కలిసి మొరపెట్టుకుంటున్నా, ఆందోళనలు చేస్తున్నా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు.వర్షాలకు ముందే చేయాల్సిన కాల్వల పనులు సకాలంలో చేయకుండా చెరువు అలుగు పడి కాల్వల నిండా నీరు చేరిన తర్వాత జేసీబీలతో పనులు చేయటం వలన ఎలాంటి ఉపయోగం వుండదన్నారు. ఇప్పటికైనా వెంటనే కాల్వలలో కలుపు మందు పిచికారీ చేయించి,గండ్లు పూడ్చాలని వారు డిమాండ్ చేశారు.ఏప్రిల్ మే నెలల్లో ఉపాది హామీ పథకంలో కాల్వల పనులు చేసి వుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదని, ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు నూతక్కి భూషణ్ రావు, మాధంశెట్టి నాగేశ్వరరావు, నూతక్కి మధుసూధనరావు, గోగినేని రాజబాబు, నంబూరి రామకృష్ణ, బ్రహ్మానందం, వేములపల్లి రాజు, నర్సింహారావు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# శంభునిపేటలో పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయాలి



**వరంగల్ సిటీ, జూన్30(ప్రజాజ్యోతి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని రంగశాయిపేట, శంభునిపేట సర్కిల్లో పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని రంగశాయిపేట కు చెందిన శంకేశి కిషోర్ సోమవారం బల్దియా ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. నిత్యం జనాలతో రద్దీగా ఉండే శంభునిపేట సర్కిల్లో కిరాణా దుకాణాలు, మెడికల్ షాపులు, బట్టల షాపులు, హోటల్లు, బేకరీలు, దవాఖాన వంటి అనేక రకాలైన వ్యాపార సముదాయాలు ఉన్నాయి. అలాగే ఆటో అడ్డా, పాఠశాల, కళాశాల, ఆర్టీసీ బస్సులు ఆపే ప్రాంతం, నిత్యం వేల సంఖ్యలో ప్రజలు రాకపోకలు చేస్తుంటారు. చేస్తారు. ఈ సర్కిల్ని ఆనుకొని ఉన్న చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ఈ సర్కిల్లో ఉన్న దుకాణాలలో కొనుగోలు చేస్తుంటారు. కానీ నిత్యం జనంతో ఉండే ఈ సర్కిల్లో ఒక సులభ్ కాంప్లెక్స్/పబ్లిక్ టాయిలెట్స్ లేక పోవడం బాధాకరం. ఉదయాన్నే ఈ సర్కిల్ కు చేరుకునే ప్రజలు, అత్యవసర పరిస్థితిలో కాలకృత్యాలు తీర్చుకోవడానికి వీలు లేక నరకం అనుభవిస్తున్నారు. ఎక్కడికి వెళ్ళాలో, ఏం చేయాలో తెలియక, తిరిగి ఇంటికి వెళ్ళలేక అయోమయంలో ఉండి పోతున్నారు. వృద్ధుల పరిస్థితి అయితే వర్ణాతీతం. మరీ ముఖ్యంగా విద్యార్థినీలు, మహిళలు ఏం చేయాలో అర్థం కాక మనోవేదనకు గురి అవుతున్నారు. ఈ యొక్క సర్కిల్లో ఒక "సులభ్ కాంప్లెక్స్" నిర్మాణం కోసమని గతంలో కూడా గౌరవ అధికారులను అభ్యర్థించడం జరిగింది. కానీ, రోడ్డుకు ఏదైనా ఒక వైపు సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తే, ఎవరు సహకరించడం లేదని, రోడ్డుకు ఇరువైపులా ప్రైవేట్ వ్యక్తులకు చెందిన స్వంత భూమి ఉందని తెలియజేసారు. ఆ తర్వాత ఈ సర్కిల్లో ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వరంగల్లో విరివిగా సులభ్ కాంప్లెక్సుల నిర్మాణం చెపట్టిన పుడు, ముఖ్యంగా ఈ రంగశాయిపేట-శంభునిపేట సర్కిల్లో అవసరం ఉంటే, ఖిలావరంగల్ పెట్రోల్ పంపు ఏరియాలో నిర్మించారు. అదే సర్కిల్లో అప్పటికే ఒక సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసి, ఉపయోగంలో ఉంది. మరొకటి, ఈ సర్కిల్ కి ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న రంగశాయిపేట వాటర్ ట్యాంకు పరిసరాల్లో నిర్మించారు. కానీ, ఈ ప్రాంతం నుండి దూరం ఉండడంతో దానిని జనం ఉపయోగించుకోలేక, నిరుపయోగంగా ఉండిపోయింది. సమయంతో సంబంధం లేకుండా సాగిపోతున్న ఈ తరుణంలో, ప్రజలు అత్యవసర కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఈ ప్రాంతంలో ఒక సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం తప్పనిసరి. సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం రోడ్డుకు ఇరువైపులా వీలు లేనందున, డివైడర్ మధ్యలో సులభ్ కాంప్లెక్సుని నిర్మించి, రోడ్డు మీద జీబ్రా క్రాసింగులు వేయించి, సులభ్ కాంప్లెక్స్ ని గుర్తించేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయించి, ప్రజలు అత్యవసర కాలకృత్యాలను తీర్చుకునేలా చేయాలని కోరారు.

# ఈసీజీపై డాక్టర్లకు అవగాహన

**- వరంగల్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహణ**




**వరంగల్ సిటీ, జూన్30(ప్రజాజ్యోతి) :** మెడికవర్ హాస్పిటల్ వరంగల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), తెలంగాణ ఏపీఐ (అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియా)తో కలిసి సోమవారం నగరంలోని పాపడం బ్లూ హోటల్లో ఈసీజీ వర్క్షాప్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ వర్క్షాప్లో సుమారుగా 110 మంది డాక్టర్లు పాల్గొనగా, గుండె సంబంధిత పరీక్షలలో ఒక ముఖ్యమైన పరీక్ష అయిన ఈసీజీ (ఎలక్ట్రో కార్డియోగ్రామ్) గురించి వివరించారు. ముఖ్య అతిథులుగా మెడికవర్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డా. షఫీ పాలగిరి, డా.శ్రవణ్ కుమార్, డా. వి. చంద్రశేఖర్, డా. భగీరత్, డా. మల్లికార్జున్, డా. రామకృష్ణ మరియు డా. దినేష్ ప్రసంగించారు. వారు ఈసీజీ పరీక్ష ప్రాముఖ్యత, వినియోగం మరియు గుండె జబ్బుల నిర్ధారణలో దీని పాత్రపై విశ్లేషణాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ సూపరిండెంట్ వినోద్ గారు, ఎంజీఎం హరినాథ్, మరియు సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**- ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తిగా చేయాలి ఆదేశం**

**- వివిధ అభివృద్ధి పనులను పరిశీలన చేశారు**



**రాయపర్తి జూన్ 30 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద సోమవారం వివిధ అభివృద్ధి పనులపై పరిశీలన చేసినారు. మండలంలోని గ్రామాలలో ప్రగతిలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించినారు, అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు మంజూరి అయినా వివిధ పనులను పరిశీలించినారు. తిరుమలాయపల్లి గ్రామంలోని కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక సందర్శన చేసి పిల్లలకు పెట్టాల్సిన మెనూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు పలు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జిల్లా పరిషత్ ముఖ్య కార్యాలధికారి రామ్ రెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి కౌసల్యాదేవి, ఇందిరమ్మ హౌసింగ్ డీఈ గణేష్, తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జి.కిషన్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ కవిత, ఏపీఓ, ఈసీ,టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు, కస్తూర్బా నందు టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం ఆదుకోవాలి



**రాయపర్తి, జూన్ 30, ప్రజాజ్యోతి :** తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఎననందుల శ్యామ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అమరవీరుల స్థూపం వద్ద శాంతియుత దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గత ప్రభుత్వం విస్మరించినందుకె ఓటమి చవి చూసిందనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులకు ఒక్కొక్కరికి ఇంటి స్థలం తో పాటు, జార్ఖండ్ తరహాలో 25000 రూపాయల పెన్షన్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.గత రెండున్నర సంవత్సరం నుంచి నానావిధ పోరాటాలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం ద్వారానే నేడు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శాంతియుత దీక్షలు చేపట్టడం జరిగిందనీ అన్నారు.ఎప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లాల కన్వీనర్ మందాటీ సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగండ్ల భాస్కర్,ఉపాధ్యక్షులు అపావత్ పంతులు నాయక్,ఎండి గుంశావళి,సహాయ కార్యదర్శి తేజ,సంతోష్ నాయక్,ముత్యం రవి,మునావత్ బికు నాయక్,మునావత్ సెవిలాల్,మునావత్ లక్ష్మణ్,ఎండి నయీమ్, చిన్నాల యాకయ్య,చిర్ర ఎల్లయ్య,దురిశెట్టి కొమురయ్య,బోడ పట్ల నారాయణ, మాలోత్ దేవేందర్, బానోతు శ్రీను నాయక్, గుగులోత్ చందు,తేజావత్ రవీందర్, మునావత్ వెంకన్న నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కొండా మురళి వ్యాఖ్యలను ఈసీ సుమోటోగా స్వీకరించాలి



**వరంగల్ సిటీ, జూన్ 30 (ప్రజాజ్యోతి) :** గత అసెంబ్లీ ఎన్నికల్లో రూ.70 కోట్లు ఖర్చు చేసి తన సతీమణి కొండా సురేఖను గెలిపించానని భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు బహిరంగంగా చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని ఎన్నికల కమిషన్ కొండ సురేఖ శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆదివారం వరంగల్లో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న కొండా మురళీధర్ రావు తన భార్య కొండా సురేఖ గెలుపు కొరకు 16 ఎకరాలు భూమి అమ్మి 70 కోట్లు ఖర్చు చేశానని సమావేశంలో మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. 2023 ఎన్నికల అఫిడవిట్లో తన పేరు మీద ఒక ఎకరం, తన భర్త కొండా మురళి పేరున 13.31 ఎకరాలు ఉన్నాయని వరంగల్ తూర్పు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ప్రస్తుత రాష్ట్ర మంత్రి కొండ సురేఖ పొందుపరిచారని, కొండా మురళి 2025జూన్ 28న ఆదివారం వరంగల్ లో జరిగిన సమావేశంలో మాట్లాడినప్పుడు ప్రస్తుతం తనకు 500 ఎకరాల భూమి ఉందని 16 ఎకరాలమ్మి రూ.70 కోట్లు ఖర్చు చేశానని చెప్పారని గుర్తు చేశారు. కొండా మురళి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషనర్కు సమర్పిస్తానని చెప్పారు. ఎన్నికల అధికారులు విచారణ చేపట్టి సురేఖ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతామన్నారు. అడ్డదారిలో వరంగల్ తూర్పు నుంచి గెలిచి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న కొండ సురేఖ నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కోటగిరి



**టేకుమట్ల జూన్ 30 ప్రజాజ్యోతి :** భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కాసగాని రమేష్ తల్లి కాసగాని రాధమ్మ మృతి చెందగా సోమవారం టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ హాజరై పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్ పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో జ్ఞానేశ్వర్



**రాయపర్తి, జూన్ 30 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలోని సెయింట్ మేరీస్ ప్రైవేటు పాఠశాలను సోమవారం వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను,తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,ఇన్చార్జి ఎంఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ పదవీ విరమణ సందర్బంగా బడి పిల్లలకు బుక్స్ పంపిని

**- జడ్పిహెచ్ఎస్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సోషల్ పేనాల మొండయ్య**



**టేకుమట్ల జూన్ 30 ప్రజాజ్యోతి :** మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ పెనాల మొండయ్య ఉద్యోగ పదవి విరమణ సందర్భంగా విద్యార్థులకు పది వేల రూపాయలు విలువగల రాయల్ అట్లాస్,ప్రైమరీ విద్యార్థులకు కంపాక్స్ బాక్స్ లు,అంగన్వాడి పిల్లలకు స్లేట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయులు వేణు,వరప్రసాద్,సుధాకర్,సతీష్,సదయ్య,రమేష్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుడు హరికృష్ణ ,అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శాంతియుత దీక్ష



**గార్ల, జూన్ 30(ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ గార్ల మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత దీక్ష పిలుపులో భాగంగా గార్ల మండలం అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి దీక్షలో కూర్చున్న ఉద్యమకారులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం 25000 పెన్షన్ కల్పించాలనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీనిఅమలు చేయాలని ఉద్యమకారులన్నారు ఆనాడు ఉద్యమంలో ముందుండి కొట్లాడి లాఠీలకు తూటాలకు ముందుండి పోరాడి అనేక కేసుల పాలై కుటుంబ పోషణ భారమై అనేక ఇబ్బందులు పడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పథకాల్లో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జడ సత్యనారాయణ,ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ కోమరాజు జగదీష్,గార్ల మండల అధ్యక్షులు ఎస్ కే జానీమియా,గార్ల టౌన్ అధ్యక్షులు దార్ల మల్లిబాబు,గౌని మల్లేశం,గౌరీ భద్రయ్య జహంగీర్ ,యాకూబ్ పాషా,భూక్యా శీను,సర్వర్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతిచ్చిన వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, బిజెపి విమల్ కుమార్ జైన్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్,పానుగంటి రాధ కృష్ణ, సిపిఎం నాయకులు కందునూరి శ్రీనివాస్, రామకృష్ణ, సిపిఐ నాయకులు కట్టబోయిన శ్రీనివాస్, జంపాల వెంకన్న,టిడిపి నాయకులు కత్తి సత్యం, ఉద్యమకారుల శాంతియుత దీక్ష కు సంఘీభావం తెలిపారు

# ఆక్రమణకు గురైన గార్ల పెద్ద చెరువు శిఖం భూములకు హద్దులు ఏర్పాటు చేయాలి

**సిపిఎం, బిఆర్ఎస్, న్యూ డెమోక్రసీ, టిడిపి పార్టీలో అధ్వర్యంలో కలెక్టర్ గారికి వినతి**



**గార్ల, జూన్ 30 (ప్రజాజ్యోతి) :** ఆక్రమణకు గురైన గార్ల పెద్ద చెరువు శిఖం భూములకు సర్వే చేపట్టి,హద్దులు ఏర్పాటు చేయాలని సిపిఎం, న్యూడెమోక్రసి, బిఆర్ఎస్, టిడిపి పార్టీల అధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్, ఆదనపు కలెక్టర్ వీర బ్రహ్మాచారిలకు వినతి పత్రాన్ని అందజేసిన నాయకులు ఈ కార్యక్రమంలో అయా పార్టీల నాయకులు కందునూరి.శ్రీనివాస్,అలవాల సత్యవతి, గంగావత్ లక్ష్మణ్ నాయక్, గుగులోత్ సక్రు, కత్తి, సత్యం గౌడ్, సంగు నాగరాజు తదితరులున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్**

**పర్వతగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న కారణంగా సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలు, ఈగలు,ఆహారం, నీటి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల జాగ్రత్త గా ఉండాలి అని మండల ప్రజలకు సూచించారు. దోమల వృద్ధి వల్ల డెంగ్యూ, మలేరియా, గున్యా వంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది. దోమలు ఇంట్లోకి రాకుండా తలుపులు, కిటికీలకు దోమతెరలు అమర్చుకోవాలి. ప్రతి శుక్రవారం ఇంటి లోని నీటి నిల్వలను పారబోసి, శుభ్రం చేసుకోవాలి. నిల్వ చేసుకునే నీటిపై మూతలు ఉంచాలి. పూల కుండీలు, టైర్స్, కూలర్స్,కొబ్బరి బోండాలు/చిప్పలు, ఇతర వాడని కంటైనర్లు లోని నీటిని పారబోయాలి.వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత కచ్చితంగా పాటించాలి. ఇంటి పరిసరాల్లో చెత్త చెదారం, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. రక్షిత మంచినీరు, కాచి చల్లార్చిన నీటిని తాగాలి. కలుషిత నీటినీ త్రాగడం వలన వాంతులు, విరేచనాలు, కామెర్లు,టైఫాయిడ్ వచ్చే అవకాశం ఉంది. ఇంట్లో వండిన ఆహార పదార్థాలు వేడిగా తినాలి. ఆహార పాత్రలపై మూతలు సరిగా ఉంచాలి. బయట ఆహారం తినకుండా ఉండడం మంచిది. ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి తగు చికిత్స పొందాలి అన్నారు.

# సేఫ్టీ మోకులను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

**- తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూన్ 30 :** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సేఫ్టీ మోకులను గీత కార్మికులు సద్విని యోగం చేసుకోవాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ అన్నారు. జయశంకర్ భూపా లపల్లి జిల్లాలోని ఎస్ఎం కొత్తపల్లి శివారు సోలిపేట తాటివనంలో సోమవారం వివిధ గ్రామాలకు చెందిన 150 మంది గీత కార్మికులకు సేఫ్టీమోకులను శ్రీపతి ప్రభాకర్ గౌడ్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉన్న మోకులతో గీతా కార్మికులు తాటి చెట్లు ఎక్కుతున్నప్పటికీ ప్రమా దవశాత్తు జారి కింద పడుతుండడంతో, ప్రమాదాల బారిన పడుతున్నారని, ప్రమాదాలను నివారించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు సేఫ్టీమోగులను అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మూడో విడత జిల్లాకు 150 సేఫ్టీ మోకులు రాగా, సోలిపేట తాటివానంలో బీసీ సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారుల సమక్షంలో సేఫ్టీ మోకులు అందించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు గాను ఈ సేఫ్టీ మోకులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, ఎక్సైజ్ శాఖ ఎస్సై రబ్బాని, ఎస్ ఎం కొత్తపల్లి గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు ఆరెల్లి రఘుపతి గౌడ్, ఉమ్మ గాని తిరుపతి గౌడ్, ముక్కెర భాను గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా నాయకులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ తో పాటు వివిధ గ్రామాలకు చెందిన గీత కార్మికులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# భవిత సెంటర్ను ప్రారంభించిన ఎంఈఓ



**టేకుమట్ల జూన్ 30 ప్రజాజ్యోతి :** టేకుమట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల విద్యా వనరుల కేంద్రాన్ని ఎంఈఓ చిధిరాల సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెవిటి, మూగ, అంద విద్యార్థులు ఇతర వైకల్యంతో బాధపడుతున్న విద్యార్థుల కోసం ఈ భవిత కేంద్రంలో ప్రత్యేక శిక్షణ ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ప్రతిరోజు సోమవారం నుండి శుక్రవారం వరకు కొనసాగుతుందని అన్నారు.మాటలు రాని విద్యార్థులకు స్పీచ్ తెరపి,అంద విద్యార్థుల కోసం బ్రెయిలీ లిపిలో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ చిక్కుల నరేష్ ,బండి రాజు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణాపూర్, టేకుమట్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశ్రాంతజీవితం సమాజసేవకు అంకితంచేయాలి

**- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్**



**తొర్రూరు, జూన్ 30 ( ప్రజా జ్యోతి) :** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, విశ్రాంత జీవితం సమాజసేవకు అంకితం చేయాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ అన్నారు. తొర్రూరు రెండవ ఎస్సై రాంజీ నాయక్ పదవీ విరమణ సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్సై దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం సహచర పోలీస్ అధికారులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవి విరమణ ఉద్యోగానికి మాత్రమేనని శేష జీవితం కుటుంబంతో గడిపేందుకు, సామాజిక సేవకు అంకితం చేయాలని కోరారు. రాంజీ నాయక్ అంకితభావం గల పోలీసు అధికారి అని, విధి నిర్వహణలో క్రమశిక్షణగా మెలిగి మంచి పేరు సాధించాడని కొనియాడారు. ఉద్యోగ ధర్మాన్ని మూడు దశాబ్దాలకు పైగా త్రికరణ శుద్ధితో నిర్వహించాడని గుర్తు చేశారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే పోలీస్ శాఖ కృషి ముఖ్యమని, అలాంటి పోలీసు విభాగంలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి శాఖకు పేరు తీసుకురావడంలో రాంజీ నాయక్ కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్, సైబర్ క్రైమ్ డిఎస్పి శ్రీనివాస్ , డిఎస్పి లు తిరుపతి, చంద్రమౌళి, ఎస్సై దీపికా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గాదరి

**తుంగతుర్తి, జూన్ 30,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, వెంపటి గ్రామ మాజీ సర్పంచ్ అతనికి సాయిలు గౌడ్ సతీమణి లక్ష్మమ్మ ఆదివారం సాయంత్రం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్



కుమార్ సోమవారం సాయిలు స్వగృహంలో మృతదేహాన్ని స్థానిక నాయకులతో కలిసి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో తుంగతుర్తి మాజీ ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కల్లట్లపల్లి శోభన్, నాయకులు మల్యాల రాములు, దుర్గయ్య, కొండగడుపుల నాగయ్య, వీరోజీ తునికి లక్ష్మమ్మ, జెక్కి సతీష్, రచ్చ నవీన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బయ్య అంజయ్య 10వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం

**ఆలేరు, జూన్ 30(ప్రజా జ్యోతి):** ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బయ్యా జ్ఞానేందర్ తండ్రి బయ్య అంజయ్య 10వ వర్ధంతి



పురస్కరించుకొని సామాజిక సేవా కార్యక్రమం లో భాగంగా సోమవారం గ్రామంలోని ఎస్సీ సోదరులకు 25 డప్పులు పంపిణీ చేసారు. బయ్య అంజయ్య సేవలను గుర్తుచేసుకుంటూ ఈ సేవా కార్యక్రమాన్ని అందరూ ప్రశంసించారు. గ్రామస్థుల ఉత్సాహంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సాయిగూడెం ఎస్సీ సంఘం అధ్యక్షుడు ముద్దెపాక లక్ష్మయ్య, సభ్యులు కిష్టయ్య, గోపయ్య, శంకర్, శేఖర్, గడిపే యాదేలి, సంగి నర్సయ్య, అంజయ్య గ్యార, జానూ, సురేష్, ముద్దెపాక కిష్టయ్య, సురేష్, కరుణాకర్, రమేష్, బాను, నరేష్, సురేష్, ప్రవీణ్, శాంతి కుమార్, అనిల్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు నల్లమాసా రమేష్, ఉపాధ్యక్షులు గ్యార సురేష్, చింతకాయల శ్రీనివాస్, ఉదరి ఆంజనేయులు, బొడ్డు సతయ్య, నల్లమాసా కృష్ణ, శ్రీరామోజు రమేష్, బొడ్డు మల్లేష్, గోవిందు మల్లేష్, గంగాధరి పరమేష్, భయ్య వెంకటేష్, జావీద్, భీమగాని సాయిరాం తదితర గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు పొందే అవకాశం

### డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

### అగ్రి డ్రోన్ లపై రైతులకు అవగాహన కార్యక్రమం

**తుంగతుర్తి, జూన్ 30,(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతంగానికి సాగునీరు విద్యుత్ వనరులు



అందించడంతో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పు సంభవించిందని సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. గగన్ డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో రైతులకు అగ్రి డ్రోన్ లపై అవగాహన సదస్సు నిర్వహించి వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలతో మరింత ఆర్థిక లాభాలను పొందుటకు డ్రోన్స్ ద్వారా చేసే పనులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గుడిపాటి సైదులు మాట్లాడుతూ...రైతులు పురుగు మందులను పిచికారీ చేయడానికి డ్రోన్ లను ఉపయోగించడం వల్ల రసాయనాలు పంటలపై ఏక రీతిగా ప్రయోగించ బడతాయన్నరు.ఇది ఉపయోగించిన రసాయనాల మొత్తాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుందన్నారు.డ్రోన్ లు తక్కువ వ్యవధిలో పెద్ద ప్రాంతాన్ని కవర్ చేయగలవని, తద్వారా మాన్యువల్ స్ప్రేయింగ్‌కు అవసరమైన శ్రమ మరియు సమయాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, గగన్ డ్రోన్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం

**మునగాల జూన్ 30 (ప్రజా జ్యోతి):** మునగాల మండలం ముకుందాపురం గ్రామంలోని హరిజనవాడ కాలనీలో గ్రామస్తులకు పౌర హక్కుల పై మండల అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ రామకృష్ణారెడ్డి ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎస్సీ కార్పొరేషన్ మండల ప్రత్యేక అధికారి నాగేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, ఏపీఓ శైలజ మరియు గ్రామ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.



## సహకార సొసైటీకి వందన వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి

### డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, టీపీసీసీ సభ్యుడు గుడిపాటి నరసయ్య

**తుంగతుర్తి, జూన్ 30(ప్రజాజ్యోతి):** తుంగతుర్తి సహకార సొసైటీకి వందనపు వెంకటేశ్వర్లు చేసిన సేవలు మరువలేనివని సహకార సొసైటీ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, టీపీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సహకార సొసైటీ ఆవరణలో 42 సంవత్సరాలు సేవలందించి పదవి విరమణ పొందిన వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ కార్యవర్గం, బంధుమిత్రులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, స్థానికులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...సహకార సొసైటీలో క్లర్కుగా, కార్యదర్శిగా పనిచేసి అనంతరం సీఈవోగా 42 సంవత్సరాలు ఒకే దగ్గర అమూల్యమైన పనులు నిర్వర్తిస్తూ జిల్లా ఉత్తమ సీఈఓ అవార్డును పొందినట్లు పేర్కొన్నారు. సొసైటీలో రైతుల పట్ల క్రమశిక్షణ కలిగి ఉండి రుణాలు మంజూరు చేయడంలోనూ రుణమాఫీ విషయములోనూ రుణాల రికవరీ లోను అమూల్యమైన పాత్రులు పోషించినట్లు వారు తెలుపుతూ సొసైటీని తన ఇల్లు గా భావించి రాత్రి పది గంటల వరకు కూడా



పనిచేసిన రోజులు ఉన్నట్లు గుర్తు చేశారు. పదవి విరమణ పొందిన వెంకటేశ్వర్లకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి ఉండి అతని సేవలు సమాజసేవలో రాణించాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ జిల్లా అధికారి, సొసైటీ వైస్ చైర్మన్ మోదం శ్రీలత ,సొసైటీ డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఫుల్ గుజ్జు యాకయ్య యాదగిరి, మజీద్, తిరుమల ప్రగడ కిషన్ రావు ,పెండెం రామమూర్తి ,ముత్యాల వెంకన్న ముత్యాల మల్లయ్య ,సంకినేని గోపాలరావు, పోలవరపు సంతోష్ ,బండారు దయాకర్ ,ఓరుగంటి శ్రీనివాస్ తల్లాడ కేదారి ఓరుగంటి అశోక్ బంధుమిత్రులు రైతులు పాల్గొన్నారు.

## ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి: కల్లూరి మల్లేశం డిమాండ్

### సిపిఎం మండల కమిటీ సమావేశంలో ప్రభుత్వంపై ఆగ్రహం

**ఆలేరు, జూన్ 30(ప్రజా జ్యోతి):**



సిపిఎం మండల కమిటీ సమావేశం

ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం ఆలయ పట్టణంలోని జరిగింది. సిపిఎం సీనియర్ నాయకులు సూదగాని సత్యరాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ, ప్రస్తుతం ఆలేరు ఆసుపత్రి ముప్పై పడకల ఆసుపత్రిగా ఉండగా, దానిని పదిహేను పడకల స్థాయికి తగ్గించడం దురదృష్టకరం. నియోజకవర్గ కేంద్రంగా ఉన్న ఆలేరు పట్టణానికి కనీసం వంద పడకల ఆసుపత్రి అవసరం. గైనకాలజీ, హార్ట్, జనరల్, కంటి, పంటి తదితర వైద్య విభాగాల్లో సేవలు అందించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు ప్రజలు చిన్న ఆరోగ్య సమస్యలకైనా హైదరాబాద్‌కి వెళ్లే పరిస్థితి తలెత్తుతోందని, ఇది పూర్తిగా అన్యాయమని అన్నారు. ఈ నేపథ్యంలో ఆలేరు ఆసుపత్రి స్థాయిని పెంచి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్య సదుపాయాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆలేరు ప్రజల చిరకాల కోరిక అయిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కూడా తక్షణమే అమలులోకి తేవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, కార్యదర్శి వర్గ సభ్యులు నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, అందే అంజయ్య, జాలపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకూడదు

### ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ డిమాండ్

**ఆలేరు, జూన్ 30(ప్రజా జ్యోతి):** ఎస్సీ వర్గీకరణ అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించరాదని ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండలం మంతపురి గ్రామంలో సోమవారం మాదిగ కులస్తుల సమావేశం ఎమ్మార్పీఎస్ తొలి తరం సీనియర్ నాయకుడు కందుల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆ సంఘం రాష్ట్ర నాయకులు, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి గ్రూప్%-%1, గ్రూప్%-%2, గ్రూప్%-%3 ప్రకారం వర్గీకరణ చట్టాన్ని అమలు చేయకపోవడం వల్ల మాదిగలకు విద్యా మరియు ఉద్యోగ నియామకాల్లో నష్టం జరుగుతోందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వంలో పలుచోట్ల వర్గీకరణ చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఇది మాదిగలకు అన్యాయం. మేం దీన్ని సహించం అని స్పష్టంగా చేసారు. జాతి జెండా పండుగగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుందాం అని ఎమ్మార్పీఎస్ ద్వారా




మాదిగలకు గుర్తింపు, గౌరవం వచ్చింది. జూలై 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని జాతి జెండా పండుగగా ఘనంగా నిర్వహించాలి అని నల్ల చంద్ర స్వామి మాదిగ పిలుపునిచ్చారు. సంఘటిత సమాజ నిర్మాణంలో ఎమ్మార్పీఎస్ పాత్రను కొనియాడుతూ, ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ ఎన్నికలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు మంతపురి గ్రామ శాఖ అధ్యక్షుడుగా కందుల స్వామి మాదిగ, ఉపాధ్యక్షుడుగా కందుల (నడిపి) స్వామి మాదిగ ప్రధాన కార్యదర్శి గ్యార మధు మాదిగ, అధికార ప్రతినిధి కందుల కర్ణాకర్ మాదిగ, కార్యదర్శి కందుల రాజు మాదిగ, ప్రచార కార్యదర్శి: కందుల సత్యం మాదిగ, కార్యవర్గ సభ్యులుగా గ్యార భిక్షపతి, కందుల కుమార్, బొల్లం నర్సయ్య, వెల్దండ రాజు, కందుల శ్రీకాంత్, గ్యార తరుణ్, కందుల రాంచంద్రయ్య, గ్యార యాదగిరి, కందుల చంద్రయ్య, వెల్దండ ఎల్లయ్య, గ్యార పరుశురామ్, ఏలూరి రవి, గ్యార బాల్ చందర్ లు ఎందుకయ్యారు. ఈ కార్యక్రమంలో కందుల నర్సింగ్ రావు, కందుల స్వామి, గ్యార మధు, కందుల రాజు తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆనంద్ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంగం సర్వసభ్య సమావేశం

**చిలుకూరు జూన్ 30 (ప్రజా జ్యోతి):** కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు గ్రామంలో ఈరోజు ఆనంద్ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధ్యక్షులు సురగాని యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిలుకూరు పశువైద్యశాల డాక్టర్ వీరారెడ్డి పాల్గొన్నారు. డాక్టరు మాట్లాడుతూ,






మన ప్రాంతంలో పాల దిగుబడి తగ్గుతుందని , రైతులు పాడి పరిశ్రమ వైపు ఎక్కువ మొగ్గ చూపడం లేదని అన్నారు. రైతులు ఎక్కువ శాతం దానా వైపే మొగ్గ చూపుతున్నారని ,దాన కాకుండా పశుగ్రాసం గడ్డి ఎక్కువగా గేదెలకు తినిపించాలని సూచించారు. రైతులు పాడి పరిశ్రమ వైపు మొగ్గ చూపాలని దానికి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. అదే విధంగా నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్షులు, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జనార్ధన్, మాజీ సర్పంచ్ కొడారు బాబు, వెంకటయ్య, ఎడవల్లి పుల్లారావు, రాంబాబు ,దొడ్డ నాగేశ్వరరావు, బండి కాశయ్య ,నూతన అధ్యక్షుడు ముక్క వీరబాబు, డైరెక్టర్లు రోశయ్య, వెంకయ్య , వెంకటేశ్వర్లు, బండి శ్రీనివాస్ గౌడ్ ,రాము ,దొడ్డ రాంబాబు, లక్ష్మయ్య, భారతమ్మ ,ఆపరేటర్లు రాంబాబు, జిలాని , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**నల్గొండ జూన్ 30(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి



ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం మొత్తం 122 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 67 ,రెవెన్యూ శాఖకు 55 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఎప్పటిలాగే ఎక్కువ ఫిర్యాదులు వ్యక్తిగత విషయాలకు సంబంధించి, భూములకు సంబంధించి ,ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించి ఉన్నాయి. ఈ



సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని ,ప్రజావాణి ఫిర్యాదుల తో పాటు, ముఖ్యమంత్రి ఫిర్యాదులు, తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం

**ఈనెల 14న తిరుమలగిరి లో 50వేల మందితో భారీ బహిరంగ సభ**

**రేషన్ కార్డులు పంపిణీ చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్న సీఎం**

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ వెల్లడి**

**తుంగతుర్తి (తిరుమలగిరి), జూన్ 30,(ప్రజా జ్యోతి):** ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తుంగతుర్తి



శాసనసభ్యులు మండల సామెల్ గుర్తు చేశారు. ఈనెల 14న తుంగతుర్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. అదే రోజు తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు అందజేయనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను మంగళవారం ఎమ్మెల్యే మందుల సామేల్ అధికారులతో కలిసి సభాస్థలితో పాటు బహిరంగ సభకు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. గత పదిహేళ్లుగా ఏ ఒక్క లబ్ధిదారుడికి కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదని ఆరోపించారు. రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరని నష్టం జరిగిందని విమర్శించారు. రేషన్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదని, రాజీవ్ ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు పేద ప్రజలు వినియోగించుకోలేక పోయారన్నారు. అందువల్ల వారు ఆర్థికంగా కూడా చాలా నష్టపోయారని మండిపడ్డారు. మారుమూల వెనుకబడిన ఎస్సీ నియోజకవర్గమైన తుంగతుర్తి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు 50 వేలకు తగ్గకుండా ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, ఆర్డీఓ వేణు మాధవరావు, తహసిల్దార్ హరి ప్రసాద్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా మరియు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన అధికారి (డివైఎస్ఓ) పదవి విరమణ



**నిజామాబాదు స్పోర్ట్స్ ప్రజాజ్యోతి జూన్ 30:** నిజామాబాద్ జిల్లా చిట్టాపూర్ చెందిన జక్కుల ముత్తెన్న మహబూబ్నగర్ జిల్లాలో 1991లో టెక్నికల్ అసిస్టెంట్గా ప్రభుత్వ ఉద్యోగంలోకి ప్రవేశించి, సమర్థవంతమైన విధి నిర్వహణతో జిల్లా యువజన క్రీడల అధికారి (డివైఎస్ఓ) స్థాయికి ఎదిగారు. విధి నిర్వహణలో ఎటువంటి మచ్చ లేకుండా 34 ఏళ్లపాటు కర్తవ్యాన్ని నిర్వర్తించిన ముత్తెన్న ఈ రోజు పదవీ విరమణ పొందుతున్నారు. సీఎం కప్,యూత్ ఫెస్టివల్స్, స్వయం ఉపాధి రుణ పథకాలు, ఇంటర్ డిస్ట్రిక్ట్ కార్యక్రమాల ద్వారా వేలాది మందికి ఉపయోగకరమైన సేవలు అందించారు. అంతర్నిహిత నిజాయితీ, పారదర్శకతతో ఆయన అందరి మన్ననలూ పొందారు. జిల్లా క్రీడాభివృద్ధికి ఎంతగానో తోడుపడ్డారు. అయన పదవి విరమణ సందర్భంగా ఈ రోజు శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్ కుమార్, సురేష్, సందీప్ గౌడ్, శేఖర్ తదితరులు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు సార్లు ప్రారంభోత్సవాలు..రైతులకు లాభం ఏంటి?

### – బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి తీవ్ర విమర్శ



**నిజామాబాద్ ప్రతినిధి:** ఒకే పసుపు బోర్డు కోసం మూడు సార్లు ప్రారంభోత్సవాలు చేస్తూ, నిజామాబాద్లో నేమ్ప్లేట్ పెట్టి, అసలు కార్యాలయం మాత్రం డిల్లీలో నడిపిస్తూ కేంద్రం మళ్లీ రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఎన్నికలప్పుడు ఐదు రోజుల్లో బోర్డు తెస్తానని ఎంపీ అరవింద్ బాండ్ పేపర్ రాసి ఇచ్చారని, కానీ పదేళ్లైనా ఆ మాట నిలబెట్టుకోలేదని గుర్తు చేశారు. స్పైసెస్ బోర్డునే పసుపు బోర్డు అని చెప్పడం, మూడు సార్లు ప్రారంభోత్సవాలు చేసుకోవడం కేవలం రైతులను మభ్యపెట్టడం అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రభుత్వం కట్టిన భవనంలోనే బోర్డు పెట్టుకుని, అదే కేసీఆర్ ను బీజేపీ నాయకులు విమర్శించడం విడ్డూరమని ధ్వజమెత్తారు. పసుపుకు క్వింటాకు 15 వేలు మద్దతు ధర ఇస్తామన్నారు, కానీ మాట తప్పి, దళార్ల చేతిలో రైతులు మోసపోతుంటే కేంద్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉందని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రెండు గ్రామపంచాయతీల

# సరిహద్దులపై సర్వే చేపట్టాలి

### – కలెక్టర్కు ఆర్గొండ గ్రామస్తుల వినతి



**రాజంపేట జూన్ 30 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని ఆర్గొండ గ్రామస్తులు, తమ గ్రామ సరిహద్దుల సమస్య పరిష్కరించాల్సిందిగా జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం ఆర్గొండ గ్రామంలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో రఘురాం అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేసి, గ్రామ సరిహద్దుల సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, రెవెన్యూ గ్రామపంచాయతీ విభజన జరిగినప్పుడు స్థానికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పక్క గ్రామానికి ఆనుకుని ఉన్న భూములను కలిపివేసిన తీరు తగదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విభజనతో మాకు న్యాయం జరగలేదు. రెండు గ్రామాల పంచాయతీల సరిహద్దులు సరిగ్గా సర్వే చేయించాలి. ఎవరి భూములు ఎక్కడ ఉన్నాయో స్పష్టత వచ్చేలా చర్యలు తీసుకోవాలి," అని వారు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేసి, సమస్యను వెంటనే పరిశీలించాలని కోరారు. అనంతరం ఆర్డీఓకు కూడా ప్రతినిధులు వినతిపత్రం అందించారు. సమస్య పరిష్కారం కోసం అన్ని విధాలుగా ప్రయత్నిస్తామని గ్రామస్తులు పేర్కొన్నారు.

## మహా న్యూస్ ఛానల్ పై దాడి చేసిన

# వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

### – టిడబ్ల్యూజెఎఫ్ కామారెడ్డి జిల్లా శాఖ



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 30.** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో శనివార%శీ% నా మహాన్యూస్ ఛానల్ కార్యాలయం పై దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలనీ కోరుతూ సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని టిడబ్ల్యూజెఎఫ్ నాయకులు మున్సిపల్ కార్యాలయం ముందుగల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కృష్ణమాచారి లు మాట్లాడుతూ దేశంలో చాలా రాష్ట్రాలలో ఏదో ఒకచోట ప్రతి రోజు జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని, జర్నలిస్టుల రక్షణకై ప్రత్యేక చట్టాలను రూపొందించి అమలు చేయాలన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన వారు రాజకీయ నాయకులైనా ? మరి ఇంకెవరైనా ?. ఉపేక్షించక వారిని గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ%శీ% పార్లమెంటులో చర్చించి జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలను రూపొందించాలని, ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో గాని దేశంలో గాని పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కృషి చేయాలని, లేనిచో టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణమూర్తి, డి, మోహన్, ఉపాధ్యక్షులు జమాల్పూర్ లక్ష్మణ్, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ దశరథ్, బంగారి, శివకుమార్, శ్రీకాంత్, భాస్కర్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరు తున్న పేదోడి స్వంత ఇంటి కల





**కమ్మర్ పల్లి జూన్ 30,ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పేదోడి స్వంత ఇంటి కళ నెరవేచడం లో భాగంగా కమ్మర్ పల్లి మండలం నాగపూర్ గ్రామానికి మొదటి విడత లో 81మంది లబ్ది దార్లను ఏంపిక చేశారు. లబ్దిదార్లకుమంజూరు పత్రాలను అందజేసి ఇళ్ళ నిర్మాణం పనులు ప్రారంభం చేశారు. అందులో మొదట 38 ఇళ్ళ నిర్మాణం కోసం కోలుతాలు చేశామని గ్రామ కార్యదర్శి %ఎ% సంధ్య తెలిపారు. కాగా బెసుమేట్ వరకు 10 పూర్తి చేశామని 3స్లాబ్ వరకు పూర్తి చేశామని ఆమె తెలిపారు.కాగా దశల వారీగా పనులు చేస్తున్నా 8మంది లబ్ధిదారులకు 8లక్ష లు వచ్చినట్లు ఆమె తెలిపారు.పనులను ఎపటికప్పుడు పర్యవేక్షతు నట్లు తెలిపారు

## ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రత్యేక రుణాలు

### ఏపిఎం కుంట గంగాధర్

**కమ్మర్ పల్లి జూన్ 30,ప్రజా జ్యోతి.** ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రత్యేకంగా ఐకెపి నుంచి రుణాలు ఇచ్చే వెసులుబాటును రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని కమ్మర్పల్లి ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్ పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన మహిళా సంఘ సభ్యురాలికి రూపాయలు 50 వేల నుంచి లక్ష వరకు ప్రత్యేక రుణం మంజూరు చేయడం జరుగుతుందని దీనిని నిర్ణీత వాయిదాల్లో కచ్చితంగా తిరిగి చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. బ్యాంకు లింకేజీ, సామాజిక పెట్టుబడినిధి మరియు స్త్రీనిధి కింద లభ్యతను బట్టి రుణం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇంతవరకు అత్యధికంగా 116 మంది లబ్ధిదారులకు ఇట్టి రుణాలు అందజేయడం జరిగిందని అన్నారు. ఇంకా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులు రుణం అవసరమైతే వెంటనే స్థానిక గ్రామ సమాఖ్య పాలకవర్గమును గాని ఐకెపి సిబ్బందిని గాని సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు తొలి జత యూనిఫామ్ అందజేయడం జరిగిందని రెండవ జత యూనిఫాంలో బాటమ్ క్లాత్ రావడంతో విద్యార్థినిలకు సంబంధించిన గౌను ప్యాంటు కుట్టడం పూర్తయిందని అన్నారు. షర్ట్ క్లాత్ రాగానే సంబంధిత పని చేయడానికి మహిళా సంఘ సభ్యులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సీజనల్ వ్యాధుల పట్ల అంతా అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ సూచించిన ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కమల కార్యదర్శి వాసవి కోశాధికారి రోజా రాణి, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, సహాయ కార్యదర్శి మౌనిక, ఐకెపి సిబ్బంది వర్ణం శ్రీనివాస్ నవీన్ కుమార్ భాగ్యలక్ష్మి పీరియ ధనలక్ష్మి అనసూయ సత్తెమ్మ 29 గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికారులు జవాబీదారుగా పని చేయాలి

### – ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలి
### – 41 దరఖాస్తుల స్వీకరణ
### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 30.** అధికారులు జవాబీదారుగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో లో ప్రజల నుంచి కలెక్టర్,అదనపు కలెక్టర్ విక్టర్, లోకల్ బాడీ కలెక్టర్ చందర్ డిఆర్డిఓ పి.సురేందర్, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లోకల్ బాడీ కలెక్టర్ చందర్ డిఆర్డిఓ పి.సురేందర్, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలని, ప్రజావాణిలో మొత్తం 141 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కులం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూజీసీ నుండి 2(ఎఫ్) గుర్తింపు

# పొందిన క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల




**ఆర్మూర్ జూన్ 30 (ప్రజాజ్యోతి)** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు జి సి) క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలకు 2( ఎఫ్) గుర్తింపును ప్రకటించింది. సాధారణంగా నాక్ నుండి 'ఏ' గ్రేడ్ పొందిన కళాశాలలు అటానమస్ హోదాకు అర్హత కలిగి ఉంటాయి. ఈ ప్రక్రియలో మొదటగా 2(ఎఫ్) గుర్తింపు, అనంతరం అటానమస్ హోదా12(బి) గుర్తింపు ఇవ్వడం జరుగుతుంది. ఈ గుర్తింపు వల్ల కళాశాల నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ,అందిస్తున్న కోర్సులకు యూనివర్సిటీ హోదా కలిగి ఉందని అర్థం.త్వరలోనే క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్కు యు జి సి నుండి 12(బి) గుర్తింపు అటానమస్ హోదా లభించే విధంగా కృషి చేస్తున్నామని కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్, సెక్రటరీ అల్జాపూర్ దేవేందర్ ,తెలియజేశారు. యు జి సి2 (ఎఫ్)గుర్తింపు లభించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, విభాగాలాధిపతులు, బోధనా బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ గుర్తింపు ద్వారా ఆర్మూర్ పట్టణానికి, అలాగే నిజామాబాద్ జిల్లా ఇంజనీరింగ్ విద్యా రంగానికి విశిష్ట గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.తద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులుఅలాగే ఉత్తర తెలంగాణ ప్రాంత యువతకు మెరుగైన విద్యా సేవలు అందించే అవకాశం ఏర్పడనుందని వారు. అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలతో ప్రైవేట్ పాఠశాలలు పోటీపడాలి

### – ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం ముందుంది
### – ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి టాపర్ విద్యార్థులకు సన్మానంలో పాల్గొన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి





**నిజామాబాద్ రూరల్ ప్రజాజ్యోతి జూన్30::** తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాల లతో ప్రైవేట్ పాఠశాలలో పోటీ పడాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చి దిద్దాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. సోమవారం నిజామాబాద్ కలెక్టరేట్ సమీకృత సముదాయంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి టాపర్ విద్యార్థులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులతో ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పోటీ పడే విధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలకు ఒక విద్యార్థిపై లక్ష రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని, ఆ ఖర్చు ఖర్చు కాదని పెట్టుబడి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని తెలిపారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు, శాస్త్రవేత్తలు, డాక్టర్లు , పెద్ద పెద్ద మేధావులు అయ్యారని అన్నారు. అలాగే తన గురించి చెబుతూ చిన్నప్పటినుండి గవర్నమెంట్ పాఠశాలలో చదివినినని, డాక్టర్ వృత్తిలో రాణించానని, ప్రస్తుతం ఎమ్మెల్యే ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎంతో మేధస్సును కలిగి ఉన్నారని, విద్యార్థులను తమ సొంత వారీగా పరిగణించి, వారికి అనుకూలమైన రీతిలో చదువు చెప్పి, గొప్పగా తీర్చిదిద్దాలని అన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ఎక్కువ శ్రద్ధ చూపి, వారిని టాపర్ గా నిరూపించాలని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులు అనగా టాయిలెట్ రూములు, నీటి వసతి, దుస్తువులు, రాగి జావా వంటివి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టి , అన్ని రకాలుగా విద్యార్థులకు ఆదుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా ఆ పాఠశాల సంబంధించిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరూ కలిసి ఎన్ రోల్మెంట్ చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల సంబంధించిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల పదవ తరగతిలో టాపర్గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు శాలువాతో సన్మానించి, మెమెంటోలు అందించడం జరిగింది. అలాగే సోమవారం రోజున పదవి విరమణ చేస్తున్న ఎంఈఓ లకి, ప్రధానోపాధ్యాయులకు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సన్మానించడం జరిగింది. అనంతరం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన్ శాసనసభ్యులు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, రాష్ట్ర కో-ఆపరేటివ్ సొసైటీ మానాల మోహన్ రెడ్డి, చైర్మన్ ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, జిల్లా గ్రంధాల చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి, డీఈఓ అశోక్, ఎంఈఓ లు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట చరిత్ర అభివృద్ధి: వారసత్వానికి నిలువెత్తు నిధి

### – చారిత్రక కోటల నుంచి నేటి మల్టీప్లెక్స్ హాస్పిటల్ వరకూ రాజంపేట పయనం





**రాజంపేట జూన్ 30 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట గ్రామం, ఏకకాలంలో చారిత్రం, వాణిజ్యం, వైద్య సేవల నిలయం గా ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రాచీన స్థలం. సుమారు 500%-%600 సంవత్సరాల క్రితం పాపన్నపేట సంస్థానాధీశులు "సీతారములపల్లి"గా స్థాపించిన ఈ గ్రామం, ఐదు దశాబ్దాల పాలనకు సాక్షిగా రాజమ్మ గారి స్మరణార్థం "రాజంపేట"గా ప్రసిద్ధి చెందింది. చరిత్రకు గుర్తింపులు:రాజంపేట చుట్టూ నిర్మించబడిన తొమ్మిది కోట బురుజులు, చెరువులు, రాతిబావులు ఇప్పటికీ గ్రామ వైభవాన్ని చాటుతున్నాయి. దేవుని చెరువు, ఊర చెరువు, చిన్నకుంట, కురెల్లికుంట, వడ్లరామన్నకుంటలు ప్రధాన నీటి వనరులు గా నిలిచాయి. పిట్టలగైని వద్ద ఉన్న రాతిబావుల నుంచి దోమకొండ, గోల్కొండ కోటలకు రహస్య సొరంగ మార్గాలు ఉన్నట్టు స్థల చరిత్ర చెబుతోంది. వాణిజ్య కేంద్రం:రాజంపేటలో శుక్రవారం జరిగే వారం సంత, అనకాపల్లి బెల్లం, బంగారు ఆభరణాలు, బట్టల దుకాణాలు ఒకప్పుడు గ్రామాన్ని ప్రధాన వాణిజ్య కేంద్రంగా మార్చాయి. చుట్టుపక్కల మండలాల ప్రజలు ఇక్కడకు వస్తూ ఉండేవారని వృద్ధులు గుర్తుచేస్తున్నారు. వైద్య సేవల్లో విస్తరణ:110 ఏళ్ల నాటు వైద్య సేవలకు కేంద్రంగా, విట్టం కుటుంబం ఏర్పాటు చేసిన రాజంపేట మల్టీప్లెక్స్ హాస్పిటల్ నేటికీ ప్రతిష్టాత్మక వైద్య కేంద్రంగా కొనసాగుతోంది. సుమారు 210 కుటుంబాలకు ఉపాధి, ఆర్థిక భరోసా అందిస్తూ, చుట్టుపక్కల గ్రామాలకు సహాయం చేస్తోంది. చారిత్రక కోటల పరిరక్షణకు పిలుపు:ప్రతి ఆగస్టు 15, జనవరి 26న జాతీయ జెండా ఎగురవేయడం సంప్రదాయం అయినప్పటికీ, ప్రాచీన కోటలు, రాతిబావులు శిథిలమవుతున్నాయి. "ఇవి కేవలం గోడలు కాదు, చరిత్రకు నిలువెత్తు గుర్తులు. భవిష్యత్ తరాలకు వీటిని కాపాడాలి," అని గ్రామ పెద్దలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజంపేట అభివృద్ధి%-%వారసత్వ సమన్వయం:మల్టీప్లెక్స్ హాస్పిటల్, వాణిజ్య కార్యకలాపాలు ఆధునికత వైపు అడుగులు వేస్తూ, చారిత్రక ఘనతను కొనసాగిస్తున్నాయి. "రాజంపేటను పరిరక్షించడం ప్రతి ఒక్కరిపై బాధ్యత," అని వారు స్పష్టం చేశారు.

## విద్యార్థులు సిఎన్ఆర్ రావు స్ఫూర్తితో యువ శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**సిద్దిపేట ప్రజాజ్యోతి:** సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ , రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రొఫెసర్ సిఎన్ఆర్ రావు (చింతామణి నాగేశ రామచంద్ర రావు) జన్మదిన సందర్భంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా "నానో టెక్నాలజీ - అనువర్తనాలు" అనే అంశంపై సదస్సును నిర్వహించారు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆంజనేయులు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. ఇన్చార్జి డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ సాలిడ్ స్టేట్ కెమిస్ట్రీ, మెటీరియల్ సైన్స్ నానో టెక్నాలజీలో సిఎన్ఆర్ రావు చేసిన విశిష్ట కృషిని గూర్చి విద్యార్థులకు తెలియజేశారు, సిఎన్ఆర్ రావు భారతదేశంలోని అత్యున్నతమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ కు డైరెక్టర్ గా పని చేశారని వారికి భారత ప్రభుత్వం చే 2014లో భారతరత్న అవార్డు పొందారని, నోబెల్ బహుమతి తప్ప వారికి రాని అవార్డు లేదని గుర్తు చేశారు. విద్యార్థులు సిఎన్ఆర్ రావు స్ఫూర్తితో యువ శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగం అధ్యాపకులు డా.జి. రవి, డా.పి. సుమలత, డా.కే. భాస్కర్, డా.జి. శ్రీనివాస్, రుక్సార్ విద్యార్థులు పాల్గొన్నారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత నిర్వాహకులను అభినందించారు.

## ప్రజాసమస్యలను తప్పనిసరిగా పరిష్కరించాలి

- ప్రభుత్వ పథకాలు..పక్కాగా అమలు - అధికారుల నిరంతర పర్యవేక్షణ
- ఈనాటి గ్రీవన్స్‌కి 97 దరఖాస్తులు - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్( ప్రజాజ్యోతి ) జూన్ 30:** ప్రజా సమస్యలు తప్పనిసరిగా పరిష్కరించాలని, ప్రభుత్వ పథకాలు పక్కగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డిఓపిడి శ్రీనివాసరావు లతో కలిసి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ప్రజల నుండి కలెక్టర్ వినతులను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖ వారికి అందజేస్తూ త్వరితగతిన ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి పరిష్కరించాలన్నారు. గ్రీవన్స్ కి 97 దరఖాస్తు లు రాగా భూ సమస్యలు.33, ఇందిరమ్మ ఇండ్ల కొరకు. 20, పింఛన్ కొరకు - 05, ఇతర సమస్యలు 39సమస్యలు ఉన్నాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషిచేయాలన్నారు,అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే విధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 30** రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వెల్దుర్తి ఎస్ఐ రాజు అన్నారు. వెల్దుర్తి మండల కేంద్రంలోని నెల్లూరు గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు,ఆర్ ఐ నర్సింగ్ యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు ఉంటాయని, భంగం కలిగించిన వారు ఎంతటి వారైనా సరే శిక్షార్హులవుతారన్నారు. కుల, మత, వర్ణ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యమత్యంతో ఉండాలన్నారు. హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.అనంతరం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేగం ఇద్దరిని బలిగొంది: ఆర్టీసీ బస్సు ఆటో డీ

- గాలిలో కలిసిన రెండు నిండు ప్రాణాలు
- ఎన్ఎస్ఎఫ్ వద్ద ఘోరమైన ఘటన
- ఘటన స్థలాన్ని పరిశీలించిన మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి





**కొల్చారం, మెదక్, జూన్ 30( ప్రజా జ్యోతి)** ఆర్టీసీ బస్సు ఆటో ఢీ కొట్టిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మంబోజి పల్లి గ్రామ శివారులో ని నిజం షుగర్ ఫ్యాక్టరీ వద్ద సోమవారం ఆర్టీసీ బస్సు, ఆటో ఢీ కొట్టిన ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల కథనం మేరకు కొల్చారం మండలం పోతన్ శెట్టిపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ (26), కౌడిపల్లి కి చెందిన నరేష్ (25)లు ఆటోలో మెదక్ వస్తున్నారు. ఆటో నడుపుతున్న శ్రీకాంత్ ఎన్ ఎస్ ఎఫ్ ముందుగా వెళుతున్న బైకును ఓవర్ టేక్ చేసేందుకు ఆటో వేగం పెంచి నడిపాడు కానీ ముందుగా వస్తున్న ఆర్టిసి బస్సును గమనించక పోవడంతో దాన్ని ఢీకొట్టాడు. రెండు వాహనాలు వేగంగ ఉండడంతో ఆటో బస్సును ఢీ కొట్టి నుజ్జు నుజ్జు అయింది. అందులో ఉన్న శ్రీకాంత్ నరేష్ లు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సైలు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను మెదక్ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లనిర్మాణం..
## భూమి పూజ లబ్ధిదారులతో కలిసి నిర్వహణ

- గ్రామ పంచాయతీ సెక్రెటరీ కృష్ణచారి





**కల్హే ర్. 30.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ శాసనసభ్యులు డా: పి. సంజీవరెడ్డి గారి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన కల్హే ర్ గ్రామానికి చెందిన నర్మల సాయవ్వ, అందె దుర్గవ్వ, నర్మ ల లక్ష్మి గార్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా సోమవారం లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కల్హే ర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ కృష్ణ చారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పి ఎ సి ఎస్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ ఎం డి సర్దార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవదాస్, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, సత్యాగౌడ్, గ్రామయువజనకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరుడి రాఘవేందర్ , రమేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.


# పెండింగ్ ఉన్న కేసులపై దృష్టి సారించాలి

- కేసులలో శిక్షల శాతం పెంచాలి - కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి - సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ




**సిద్దిపేట ప్రజాజ్యోతి:** సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ పోలీస్ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో సోమవారం పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించి ( 2024, 2025 అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి ఏసిపిలను. సీఐలను, అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ మాట్లాడుతూ కేసులలో శిక్షల శాతం పెంచాలి అన్నారు.ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయి పూర్తి విచారణ చేసి నివారణ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అన్నారు.పెండింగ్ ఉన్న కేసులపై దృష్టి సారించాలి అన్నారుగంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై మరింత నిఘా పెంచి గంజాయి రహిత జిల్లాకు కృషి చేయాలని తెలిపారు. ప్రో యాక్టివ్ పోలీస్ సింగ్ పై దృష్టి సారించి, నేరాలను తగ్గించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో కలసి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు.సైబర్ నేరాలపై వచ్చే దరఖాస్తులపై ప్రతిరోజు మానిటర్ చేసి బాధితులకు రిఫండ్ వచ్చే విధంగా ప్రాసెస్ చేయాలని సూచించారు సిద్దిపేట డిస్టిక్ కోర్టు (పిపి) పబ్లిక్ ప్రాసిక్యూటర్ జీవన్ రెడ్డి, సిద్దిపేట అడిషనల్ కోర్టు (పిపి) ఆత్మా రాములు, కేసుల ఇన్వెస్టిగేషన్లో శిక్షలు పడే విధంగా మెలుకువల గురించి ఇన్వెస్టిగేషన్లో చేస్తున్న పొరపాట్ల గురించి అధికారులకు వివరించారు. సీసీటీఎంఎస్ డాటాను వారానికి ఒక్కసారి సంబంధిత ఏసీపీలు మానిటర్ చేయాలని సూచించారు.%జజు×=% పోర్టల్ లో ఫోన్లు పోయినట్టు నమోదైన ఫిర్యాదులలో వెంటనే ఫోన్లు రికవరీ చేయాలని సూచించారు. మీసేవ ద్వారా వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామాలలోని పట్టణాలలోని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దు.అన్నారు ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలి అన్నారు. ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. అన్నారుఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, నరసింహులు, సదానందం, రవీందర్, శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ,ఇన్స్పెక్టర్లు/ సీఐలు వాసుదేవరావు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, శ్రీనివాస్, శ్రీను మహేందర్ రెడ్డి, సైదా, ముత్యం రాజు, లతీఫ్, రమేష్, శ్రీధర్, దుర్గ, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గోడకు కన్నం వేసి బ్యాంకు చోరీకీ యత్నం







**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 30** వెల్దుర్తి పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్‌లో చోరీకి ప్రయత్నించిన ఘటన సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు వెలుగు చూసింది. దుండగులు బ్యాంకు ప్రహరీ గోడ దూకి బ్యాంకు వెనుక వైపు గోడకు కన్నం వేసి బ్యాంకులోకి ప్రవేశించారు. స్ట్రాంగ్ రూమ్ లోకి ప్రవేశించే క్రమంలో బ్యాంకులో ఉన్న ఎమర్జెన్సీ అలారం మోగడం వలన ఫలితం లేకపోవడంతో దుండగులు అక్కడి నుండి పారిపోయారు. అలారం మోగడంతో స్థానికులు సోమవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్,సిఐ రంగా కృష్ణ అప్రమత్తమై ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాంకులో ఎలాంటి నగదు, వస్తువులు పోలేదని బ్యాంక్ సిబ్బంది తెలిపారు.


### ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేసిన
### ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి




**తొగుట జూన్ 30 (ప్రజా జ్యోతి):** మండలంలోని లింగంపేట గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిపి ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసిన గాంధారి నరేందర్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో ఏ ఈ బసప్ప పంచాయతీ కార్యదర్శి సతీష్ మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి భరత్ తేజ మల్లేశం గౌడ్, గ్రామ అధ్యక్షుడు మురళి మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు జేయాల నర్సింలు,నర్సింలు, కవిత రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి: డీఎస్పీ నరేందర్ గౌడ్

- సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి - సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త - వ్యక్తిగత వివరాలలో గోప్యత









**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 30** అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ మెసేజెస్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు చేసే మోసాల నుండి తమను తాము కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేసారు. మీకు తెలియని నంబర్ల నుండి వీడియో కాల్స్ వస్తే లిఫ్ట్ చేయరాదని, అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో స్నేహం చేయరాదని, ఎదుటి వ్యక్తి గూర్చి పూర్తిగా తెలుసుకున్న తర్వాతే తమ సమాచారాలను పంచుకోవాలని ఆయన తెలిపారు.ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలు ఇంటర్నెట్ ద్వారా బ్యాంకు ఖాతాలను హ్యాకింగ్ చేయడం లేదా ఇతర ఆర్థిక మోసాల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు.

**యువత ఆత్మహత్య ఆలోచన వద్దు**

కష్టాలు, సమస్యలు జీవితంలో ఒక భాగమని, ప్రతి ఒక్కరికి సమస్యలు ఉంటాయని, అయితే సమస్యలు వచ్చినప్పుడు కృంగిపోకుండా వాటిని ఎదుర్కొనేందుకు మనం ప్రయత్నించాలని, చావు కేవలం సమస్యలను వదిలించుకోవడమేనని, ఆత్మహత్య చేసుకోవాలని ఆలోచించడం కంటే, ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని, వాటిని పరిష్కరించుకోవడానికి యువత ప్రయత్నించాలని, ధైర్యంగా మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలన్నారు.కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కొని తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. ఉద్యోగాలు పొందే సమయములో, పాస్ పోర్ట్ పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత యొక్క జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని యువతీ యువకులు గుర్తుంచుకోవాలన్నారు. క్షణికావేశంలో జరుగుతున్న ఘటనలతో కుటుంబాలు చిన్నాభిన్నమై రోడ్డున పడుతున్నాయని, ఆవేశంలో తీసుకుంటున్న నిర్ణయాల వల్ల నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని, నిండు నూరేళ్లు బతకాల్సిన వారు క్షణికావేశ నిర్ణయాల వల్ల శవాలుగా మారి కుటుంబాలను శోక సముద్రంలో ముంచేస్తున్నారు.

**బహిరంగ ప్రదేశాల్లో మహిళలు జాగ్రత్త**

బహిరంగ ప్రదేశాల్లో, రద్దీ లేని ప్రదేశాల్లో మహిళలు ఒంటరిగా నడిచేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వీలైతే, ఎవరితోనైనా కలిసి ప్రయాణించాలని, ఇలా చేయడం వలన చైన్ స్నాచర్‌ల బారిన పడే అవకాశం ఉండదని,బహిరంగ ప్రదేశాల్లో సెల్ఫోన్‌లో మాట్లాడుతూ, ఇతర విషయాలపై దృష్టి పెట్టి నడవకుండా, ఎప్పటికప్పుడు చుట్టూ జరుగుతున్న వాటిని గమనిస్తూ ఉండాలన్నారు. చైన్ స్నాచింగ్ ఘటనలు జరిగినట్లయితే వెను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వలని ఆయన సూచించారు.

**ప్రేమ పేరుతో మోసపోవడం**

ప్రేమించిన వ్యక్తిని మోసం చేయడం, లవ్ అండ్ ఎఫైర్‌తో మోస పోవడం వంటి సంఘటనలు ఈ మధ్య చాలా కామన్ అయిపోయాయని, అందుకు సంబంధించిన వార్తలు తరచుగా వైరల్‌గా మారుతున్నాయని, ప్రేమ పెళ్లి మోసం వంటి అంశాలు, సంఘటనలు సోషల్ మీడియాలో చర్చకు దారితీస్తున్నాయన్నారు.సోషల్ మీడియాలో పరిచయాలు పెంచుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండలని, నమ్మదగిన వ్యక్తులతో మాత్రమే పరిచయాలు ఏర్పరచుకోవాలని,ప్రేమ వివాహాల గురించి, వాటిలో ఎదురయ్యే సమస్యల గురించి అవగాహన పెంచుకోవాలని, అవగాహనతో తీసుకున్న నిర్ణయాలు జీవితంలో సంతోషాన్నిస్తాయన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి

- పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం
- ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్




**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 30:** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ అధికారులకు ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంలో భాగంగా సోమవారం వివిధ శాఖల సంబంధిత అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించి, సమస్యను పరిష్కరించడం వంటి లక్ష్యంతో కలిగిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ఈ ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించాలని, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలు పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి, అనాథలుగా ఉంటే వారిని కేర్‌హోమ్‌కు తరలించే ప్రక్రియను దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా అదనపు ఎస్పీ కోరారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జూలై 1 నుంచి 31వ తేదీ వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించడం జరుగుతుంద న్నారు. అందుకు అవసర మైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేశారని తెలిపారు. పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పలు పరిశ్రమలు, హోటల్స్, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా డి డబ్ల్యూ ఓ .హైమావతి మెదక్ ఆర్డీఓ కే. రమాదేవి,సురేష్ బాబు డీపీవో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఉప్పలయ్య తూప్రాన్ డివిజన్ రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి జ్ఞానజ్యోతి, డీసీపీవో కరుణశ్రీ మరియు లేబర్ డిపార్ట్మెంట్ నుండి సత్యంద్ర ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నమూనా ఇళ్లకు ముగ్గు పోసిన ఎంపీడీవో





**యాలాల్ జూన్ 30 ప్రజాజ్యోతి :** యాలాల మండలం పగిడిపల్లి, అక్కంపల్లి గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోవాలనే నిరుపేదల కోసం ఇందిరమ్మ నమూనా ఇళ్ల కోసం ముగ్గుపోసే కార్యక్రమంలో ఎంపీవో యాదయ్యతో కలిసి పాల్గొన్నారు. దశల వారీగా మొదట ఇంటి స్థలం ఉన్న వాళ్ళందరికీ ఇల్లు కట్టిస్తూ లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ ఏఈ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శులు ఉదయ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

### కోఆర్డినేటర్ ఎస్ రవికుమార్



**బషీరాబాద్ జూన్ 30 ప్రజాజ్యోతి :** చదువు మధ్యలో ఆపేసి రెగ్యులర్ గా పాఠశాలకు వెళ్లలేని వారికోసం సార్వత్రిక విద్యా విధానం చదువుకునే అవకాశం తెలంగాణ ఓపెన్ స్కూల్ కల్పిస్తుంది కోఆర్డినేటర్ ఎస్ రవికుమార్ (హిందీ పండిత్) అందుకు సంబంధించిన వివరాల వెల్లడించారు. పదవ తరగతి చదువుకునే వారు పుట్టిన తేదీ రుజువు, పాఠశాల రికార్డ్స్, టిసి స్టడీ సర్టిఫికెట్, మున్సిపల్, తాసిల్దార్, పుట్టిన తేదీ అటెస్టేడ్ కాపీ, అభ్యాస కుల పదవ తరగతి అడ్మిషన్ పొందుటకు 31.0 8.2005 14 సంవత్సరాలు వయసు నిండి ఉండాలి,కుల ధ్రువీకరణ,పి హెచ్ సి, పిఒసి ఉన్నట్లయితే దానికి సంబంధించిన మెమో, ఆధార్ కార్డ్, అభ్యాసకుని పాస్పోర్ట్ సైజ్ కలర్ ఫోటో అభ్యాస కుని సంతకం ఉండాలి. ఇంటర్మీడియట్ అప్లై చేయడానికికావలసిన డాక్యుమెంట్స్ ఎస్ఎస్సి మేమో, అభ్యాసకుడు తప్పనిసరిగా తేదీ 31.08.2025 నాటికి 15 సంవత్సరాలు వయసు ఉండాలి, కుల ధృవీకరణ సర్టిఫికెట్, పిహెచ్ఈ సర్టిఫికెట్ ఉన్నట్లయితే, టి ఓ సి, ఆధార్ కార్డు, అభ్యాసకు నీ పాస్పోర్ట్ సైజ్ కలర్ ఫోటో, అభ్యాస కొన్ని సంతకం, పదవ తరగతి ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ఆన్లైన్లో చేయుటకు తెలంగాణ ఓపెన్ స్కూల్ వెబ్సైట్ లింకు అడ్రస్ హెచ్టిటిపి ఎస్/ డబ్ల్యు డబ్ల్యు డాట్, తెలంగాణ ఓపెన్ స్కూల్ డాట్. ఓఆర్జి/అభ్యాసకులు అడ్మిషన్ ఆన్లైన్ చేసిన తర్వాత వారి యొక్క ఆన్లైన్ అప్లికేషన్ ప్రింట్ అవుట్ కాపీ, ఫీజ్ రిసిప్ట్ రెండు సెట్లు మరియు సంబంధిత సర్టిఫికెట్ జిరాక్స్ అటెస్టెడ్ కాపీలు రెండు సెట్లతో పాటు అభ్యసకుడు పాస్పోర్ట్ సైజ్ కలర్ ఫోటో ఆన్లైన్ అప్లికేషన్ మీద వారి యొక్క సంతకం, ఏఐ సెంటర్ కోఆర్డినేటర్ ఎస్.రవికుమార్ (హిందీ పండి) జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ బషీరాబాద్ నందు జులై 27 తారీకు వరకు సర్టిఫికెట్స్ అందజేయాలి, ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రభుత్వ గుర్తింపు ఉంటుందని ఉన్నత చదువులు, పదోన్నతులు, ఉద్యోగులకు కూడా అరులు ఉంటుందని అన్నారు. మరిన్ని వివరాలకు 8328 4133 21 నెంబర్ను సంప్రదించవచ్చు.

## మంచినీరు డ్రైనేజీ సమస్యలు తెలెత్తకుండా చర్యలు


### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూన్ 30 (ప్రజా జ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోని కాలనీలల్లో, బస్తీలలో డ్రైనేజీ సమస్యలపై జలమండలి అధికా రులు వాటర్ వర్క్స్ జనరల్ మేనే జర్ కృష్ణ వారి బృందంతో కలిసి ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పొంగుతున్న డ్రైనేజీలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. అధికారులు, వివిధ శాఖలతో అధికారులతో కలిసి ఒకరికొకరు సమన్వయంతో పని చేయాలని,ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు.పాపిరెడ్డి నగర్, హెచ్ఏఎల్ కాలనీ,పలు బస్తీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అందుకు జిఎం కృష్ణ స్పందిస్తూ కార్పొరేటర్ ఆదేశాల మేరకు డివిజన్ లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం నరేందర్ రెడ్డి,మేనేజర్ అభిషేక్ రెడ్డి,మేనేజర్ సందీప్ రెడ్డి,పాపిరెడ్డి నగర అధ్యక్షులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, హెచ్ఏఎల్ కాలనీ ప్రెసిడెంట్ పరశు రామ్,లింగారెడ్డి,కొండల్ రెడ్డి,కుమార్, సిద్దయ్య, శ్రీనివాస్ రెడ్డి,శంకర్,నరేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్జత్ నగర్లో ట్రాఫిక్ కష్టాలు పరిష్కరించే నాథుడే కరువైయుండు

### - సిపిఐ నాయకులు రామకృష్ణ, కే చందు యాదవ్



**శేరిలింగంపల్లి, జూన్ 30 (ప్రజాజ్యోతి):** హైటెక్ సిటీ కూతపేట దూరంలో ఉన్న ఇజ్జత్ నగర్ లో ప్రతిరోజు ట్రాఫిక్ తో నరకం అనుభవిస్తున్న కాలనీవాసులు. ఇంటి నుండి కాలు తీసి బయట పెట్టాలంటే భయం. ఎక్కడికన్నా వెళ్లాలన్నా ఆఫీసులకు, జాబర్కు, కులీ పనిచేసుకునే వాళ్లకు చాలా ఇబ్బంది అవుతా ఉంది... ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసిన,ట్రాఫిక్ను నియంత్రణ చేయాలని పలుమార్లు సీఐ ట్రాఫిక్ దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం శూన్యం.స్థానిక ఎమ్మెల్యే. ఆర్కపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం శూన్యం.స్థానిక కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం శూన్యం... కాలనీ వాసులు ఎలక్షన్ల ముందల ఇచ్చిన హామీలను నిలబెట్టని నాయకులకు రాబోయే ఎలక్షన్లలో సరైన నిర్ణయం తీసుకొని మాకు న్యాయం చేసే నాయకుని ఎంచుకుంటామని ప్రజలు కోరుకుంటున్నారు.ప్రజలకు ఇన్ని సమస్యలు ఏర్పడుతున్న కనువిప్పు గాని నాయకులు అధికారులు ఉండి లేనట్టే అని మండిపడ్డారు. ఇప్పటికైనా సమస్య పర్యవేక్షించి సంబంధిత అధికారులైన మాకు న్యాయం చేయాలని ఇజ్జత్ నగర్ ప్రజలు కోరారు.

## తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక శాఖ సలహాదారుగా దరువు అంజన్న నియామకం



**కుత్బుల్లాపూర్ జూన్ 30(ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సలహా కమిటీ మెంబర్ గా ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న భాషా సాంస్కృతిక, ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు నియామక పత్రాలు అందజేశారు, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ పెడదారి పడుతున్న యువతను సన్మార్గంలో నడిచే విధంగా కార్యక్రమాలు చేపడుతూ, సమాజ అభివృద్ధికై కృషి చేస్తారు. ఈ సందర్భంగా దరువు అంజన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తమకు అప్పగించిన ఇట్టి మహత్తర కార్యక్రమాన్ని భుజాలపై వేసుకొని అమలుపరిచేలా కృషి చేస్తామని అన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రీన్ ఇండియా సెలబ్రేషన్



- విద్యార్థి దశలో నాటిన మొక్కలే రేపటి వృక్ష సంపద
- జీవకోటి మనగడకు చెట్లే ఆధారం
- పాఠశాల ఏజియం వెంకట్
- స్థానిక ప్రిన్సిపల్ ఇమ్రాన్ భాషా



**తాండూర్ జూన్ 30 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ శివారులో కొనసాగుతున్న శ్రీ చైతన్య పాఠశాల (రెండవ బ్రాంచ్)లో సోమవారం రోజు పాఠశాల ఏజీఎం వెంకట్ ఆదేశాల మేరకు,ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఇమ్రాన్ భాషా ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇమ్రాన్ భాషా మాట్లాడుతూ ప్రతి ఏడాది కూడ శ్రీ చైతన్య యాజమాన్యం సూచనల మేరకు విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా విద్యార్థులకు చదువు నేర్చుకోవడం ఎంత ముఖ్యమో అదే స్థాయిలో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రారంభంలోనే జరుపుకుం టామన్నారు. ప్రతి విద్యార్థికి గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంపై అవగాహన కల్పించడం కూడా అయితే ముఖ్యమన్నారు. విద్యార్థులు మొక్కలు నాటి వాటిని సంరక్షించవలసిన బాధ్యత పై అవగాహన కల్పించమన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే మనకు కావాల్సిన ఆక్సీజన్ వాయువు విడుదల కావడంతో పాటు సరైన సమ యంలో వర్షాలు కురవడంతో భూగర్భ జలాలు సైతం పెరుగు తాయన్నారు. చిన్ననాటి నుండే విద్యార్థులు మొక్కలను పెంచే అలవాటు అలవర్చుకోవాలని సూచించారు. ఆ మొక్కనే మీరు పెద్దయ్యాక పలాలు ఇచ్చే వృక్షంగా మారుతుందన్నారు. ప్రతి నెల నిర్వహించే స్మార్ట్ లీవింగ్ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని చేపట్టేమన్నారు. రోజురోజుకు అంతరించిపోతున్న చెట్లను రక్షించ కపోతే రానున్న రోజుల్లోమానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. ముందు తరాల జీవన విధానం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. నాటి పెద్దలు నాటిన మొక్కలే నేడు మనకు ఆక్సిజన్ వాయువు విడు దల చేస్తున్న వృక్ష సంపద అని గుర్తు చేశారు. చెట్లను పెంచకపోవడంతో అనేకమైన విషపు కాలుష్యాన్ని నియంత్రి స్తుందన్నారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల డీన్ నజీర్ మియా, ప్రైమరీ ఇంచార్జి అయేషా, పలు వురు ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం

- బషీరాబాద్ మండలంలో 300 నుంచి 400 కోట్లతో అభివృద్ధి పనులు - పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు - ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**బషీరాబాద్ జూన్ 30 ప్రజాజ్యోతి :** బషీరాబాద్, మండల కేంద్రం రైస్ మిల్లు దగ్గర సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి,పార్టీ పదవుల నామినేటెడ్ పదవులు భర్తీకి నాయకులు కార్యకర్తలు నుంచి పిసిసి ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి ఫైనాన్స్ కమిషనర్ నెంబర్ రమేష్ మహారాజ్ అధికార ప్రతినిధి నరేందర్ దరఖాస్తులు స్వీకరించడం జరిగింది కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మొత్తం కార్యకర్తల సమావేశ నిర్వహించడం జరుగుతుంది కార్యకర్తల దగ్గర వెల్లి అప్లికేషన్ తీసుకొని గ్రామ కమిటీ, మండల, బ్లాక్ , మున్సిపల్ అధ్యక్షుల అప్లికేషన్స్ తీసుకొని గాంధీభవన్లో ఆన్లైన్ చేసి కాంగ్రెస్ పార్టీలో ఎన్ని రోజుల నుంచి పనిచేశారని అంశం పైన అప్లికేషన్లు పరిశీలించి పార్టీకి కష్టపడ్డ వారికి ఎన్నిక చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ఇన్చార్జి ఆదేశాల ప్రకారంగానే కొత్త పాత అని తేడా లేకుండా 80 శాతం పాతవారికి 20% కొత్తవారికి పదవులు ఎంపిక చేయాలని నిర్ణయించడం జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు చేయడం జరిగింది రైతు రుణమాఫీ రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి 3,500, మంది ఆగస్టు నెలలో మరో 3,500 ఇవ్వడం జరుగుతుంది గత ప్రభుత్వం ఒక ఇల్లు ఇయ్యలేకపోయింది కానీ ఎన్నో గొప్పలు చెప్పుకుంది మన పార్టీ పనిచేసి చూపెడుతుందని అన్నారు. ఇటువంటి సంక్షేమ పథకాలు చేస్తున్న సందర్భంగా పక్క నున్న రాష్ట్ర వాళ్లు మన ముఖ్యమంత్రిని మెచ్చుకోవడం జరుగుతుంది అన్నారు.ఈ సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ పదవులకు నాయకులు, కార్యకర్తలు అప్లికేషన్ చేసుకోవాలని పాత కొత్త తేడా లేకుండా కలిసి పని చేద్దామని సూచించారు, వచ్చే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసి ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు వస్తాయని అన్నారు. రాబోయే స్థానిక ఎలక్షన్లో ఎంపీటీసీలను సర్పంచ్లను ఎంపిక గ్రామ కార్యకర్తలు చెప్పిన వారికి టికెట్లు ఇస్తామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి 18 నెలల అవుతుంది సంక్షేమ పథకాల అందిస్తున్నాం వాటి గురించి ప్రజలకు తెలియజేయాలి. గత బిఆర్ఎస్ పార్టీ జీవోలకు పరిమితమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాండూర్ ఎమ్మెల్యే గెలిచాక 300 -400 కోట్లతో బషీరాబాద్ మండలం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు యాలాల మండలంలోని ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నాం స్థానిక ఎలక్షన్లో మన పార్టీకి చెందిన సర్పంచులు ఎంపీటీసీలు గెలిస్తేనే అభివృద్ధికి ఎక్కువగా అవకాశం ఉంటుందని, ప్రతి గ్రామంలో 20 లక్షల నుండి కోటి రూపాయల వరకు అభివృద్ధి పనులు చేస్తున్నాము అన్నారు. అక్కడక్కడ గ్రామాలలో చిన్న చిన్న పొరపాట్లు ఉంటే సర్దుకుని పోదాం ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం ఇటీవల ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి పత్రాలు అందజేశామని గ్రామాలలో అందరితో మాట్లాడి పార్టీ అభ్యర్థులను గెలిపించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సొసైటీ వైస్ అజయ్ ప్రసాద్, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, వికారాబాద్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప, అనిల్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ సతీష్, మాజీ యూత్ ప్రెసిడెంట్ రాజా వర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డా ప్రతి ఒక్కరికి పదవి





**యాలాల్ జూన్ 30 ప్రజాజ్యోతి :** పార్టీ కోసం, పార్టీ పటిష్టత కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి పదవి వరిస్తుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం యాలాల మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పదవులు నామినేటెడ్ పదవుల భారతి కోసం దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. పాత కొత్త తేడా లేకుండా పార్టీ విజయానికి దోహదం చేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందన్నారు. రాబోయే సంస్థ కథ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా విజేయమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కాకతీయ ఎన్నికల కంటే ముందే పార్టీ పదవులను భర్తీ చేస్తామన్నారు. తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. యాలాల మండలంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో ఏర్పాటు చేయబోతున్నామన్నారు. జుంటుపల్లి శివసాగర్ ప్రాజెక్టుల అభివృద్ధికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మలను అందిస్తున్నామన్నారు.ఇంతకుముందు పగిడిపల్లి నుండి పటేల్ చింత తాండా వరకు రూ. 1.85 కోట్లతో బ్రిడ్జి , బీటీ రోడ్డు నిర్మించడం కలసి శంకుస్థాపన చేశారు. పటేల్ చింత తాండా లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్ మహారాజ్, అధికార ప్రతినిధి నరేందర్, పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి తదితరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు అమృతప్ప మాజీ కోఆప్షన్స్ సభ్యుల అక్బర్ బాబా హనుమంతు ముదిరాజ్ మైపాల్ మాజీ అధ్యక్షులు భీమయ్య పగిడాల రఘు రెడ్డి హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ బెన్నూర్ రాఘవేందర్ రెడ్డి మాజీ సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం... చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య







**శంకర్ పల్లి జూన్30 (ప్రజా జ్యోతి) :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని చేవెళ్ల శాసనసభ్యుడు కాలే యాదయ్య పేర్కొన్నారు. శంకర్ పల్లి మండలం పరిధిలోని రావులపల్లి కలాన్, సంకేపల్లి గ్రామాలకు వెళ్లే రహదారుల నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ రోడ్లు భవనాల శాఖ రోడ్డు నుంచి రావులపల్లి కలాన్ గ్రామం వరకు రూ. 2.50 కోట్ల నిధులతో చేపట్టే తారు రోడ్డు పనులకు, సంకేపల్లి చౌరస్తా నుంచి గ్రామం వరకు రూ. 55 లక్షల ఎం ఆర్ ఆర్ నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శంకర్ ప ల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దేవుని పరమేశ్వర్ రెడ్డి, శంకర్పల్లి సొసైటీ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి, రావులపల్లి కలాన్ మాజీ సర్పంచ్ పావని హనుమంత్ రెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ శ్రీధర్, ఏ. ఈ నందకిషోర్, మండల పంచాయతీ అధికారి గిరిరాజ్, సంకేపల్లి, అంతప్ప గూడ మాజీ ఎంపిటిసిలు మేఘన సంజీవరెడ్డి, కొండా దశరథ్, సంకేపల్లి మాజీ సర్పంచులు ఇందిరా లక్ష్మణ్, కావలి గోపాల్, దేవుని శ్రీనివాసరెడ్డి, భద్రయ్య ,శంకర్ పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్, నాయకులు విద్యాధర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సాత ప్రవీణ్ కుమార్, సంజీవరెడ్డి, సురేష్ కుమార్, రామయ్య, సత్యనారాయణ రెడ్డి కావలి వెంకటేష్ సత్తయ్య సుధాకర్ వెంకటేష్ మోహన్ సుధాకర్ రాజు వెంకటేష్ బాలయ్య మల్లేష్ రామయ్య, రావులపల్లి కలాన్ రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సభ్యులు యువకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం



**సికింద్రాబాద్/కంటోన్మెంట్, జూన్ 30 (ప్రజాజ్యోతి) :** నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కారించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నాయి బ్రాహ్మణ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆనంద్ ఆదేశాల మేరకు నాయి బ్రాహ్మణ సెల్ కో కన్వీనర్స్ నరసింహారావు మరియు సతీష్ లు 10అంశాలతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు.

వినతి పత్రంలో హెయిర్ కట్టింగ్ సెలూన్ల నిర్వణ ఇతర కులస్థులకు అన్యులకు ఇవ్వరాదని, 50 సంవత్సరములు నిండిన క్షవర కుల వృత్తిదారులకు, సన్నాయి, డోలు, మంగళవాయిద్య కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయాలనీ, దేవాలయాలలో, ప్రైవేట్, ప్రభుత్వ హాస్పటల్లలో (సంబం ధిత పనులలో, సేవలలో) కుల వృత్తిదారులకే కేటాయించాలనీ, మోడరన్ హెయిర్ కట్టింగ్ సెలూన్లను ఏర్పాటు చేసుకొనుటకు ప్రత్యేకమైన ఆర్థిక సహాయము అందించాలనీ, నాయీ బ్రాహ్మణ క్షవర వృత్తిదారులకు, ప్రతేక రక్షణ చట్టం చేయాలనీ, మంగళ వాయిద్య కళాకారులకు, దేవాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులలో నియామాకం చేపట్టాలనీ, పోలీస్ బెటాలియన్ లలో అత్యవసర సర్వీసులను అందిస్తున్న క్షవర వృత్తిదారుల సర్వీసులను క్రమబద్ధీకరించాలనీ, మంగళవాయిద్య కళా శిక్షణకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలనీ, నాయి బ్రాహ్మణ వృత్తి నైపుణ్యం పెంచుకొనుటకు కేంద్ర అకాడమీని ఏర్పాటు చేయాలనీ, రాబోయే స్థానికి జీహెచ్ఎంసి ఎన్నికలలో నాయీ బ్రాహ్మణులకు 10 శాతం టికెట్లు ఇవ్వాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. అలగే నాయి బ్రాహ్మణ భవనాన్ని నిర్మించాలని కోరారు. వినతి పత్రం అందుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

### పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల్ టౌన్,జూన్ 30, (ప్రజాజ్యోతి)

విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్.ఐ మన్మధ రావు , ఏ.ఎస్.ఐ ఖాజా నజముద్దీన్ ని శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన ఎస్పీ. సోమవారం రోజున జిల్లా




పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుదీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.అనంతరం పదవి విరమణ పొందిన ఎస్.ఐ మన్మధ రావు ,ఏ.ఎస్.ఐ లు ఖాజా నజముద్దీన్ పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సైదులు,ఆర్ఎస్ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం

జగిత్యాల టౌన్ 30 (ప్రజా జ్యోతి)

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జగిత్యాల జిల్లా ఆద్వర్యం లో




అదనపు కలెక్టర్ బీఎస్ లత అధ్యక్షతన ఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలు పై పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్
ఈ కార్యక్రమంలో %=ఞా% మధుసూదన్,జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్,%ఎంజూ% రఘు చందర్,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,మానిటరింగ్ కమిటీ సభ్యులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జన ప్రతిధ్వని వేదిక (ఎన్జీఓ) మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా ఆకుల కిషోర్ రెడ్డి నియామకం

జగిత్యాల టౌన్,జూన్ 30, (ప్రజాజ్యోతి)

జన ప్రతిధ్వని వేదిక (ఎన్జీఓ) స్వచ్ఛంద సంస్థ అనుబంధ కమిటీలోని మీడియా



సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా కిషోర్ రెడ్డి నియామకం అయ్యారు.
సోమవారం రోజున సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బాస మహేష్ మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా తాటిపల్లి గ్రామానికి చెందిన ఆకుల కిషోర్ రెడ్డిను నియమిస్తూ నియామక పత్రం జారీ చేశారు.వీరి నియామకం వెంటనే అమలులోకి వస్తుందని మహేష్ నియామక పత్రంలో పేర్కొన్నారు. ఈ నియామకం సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పెట్టిన బాధ్యతకు న్యాయం చేయుటకు రాష్ట్రములో జరుగుతున్న అన్యాయాల పై ఎప్పటికప్పుడు చట్టపరమైన సలహాలు సూచనలు తీసుకుంటూ బాధితులకు అండగా నిలవడంతో పాటు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జన ప్రతిధ్వని వేదక (ఎన్జీఓ) స్వచ్ఛంద సంస్థ బలోపేతానికి ఆశయాల సాధనకు ఎల్లవేళలా కృషి చేస్తానని కిషోర్ రెడ్డి తెలిపారు.

## ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టు లను భర్తీ చేయాలి

జగిత్యాల టౌన్, జూన్ 30,(ప్రజాజ్యోతి)

రిజర్వేషన్ అభ్యర్థులు లేక ఖాళీగా ఉన్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను క్యారీ ఫార్వర్డ్ చేయకుండా వెంటనే భర్తీ చేయాలని పిఆర్టియుటీఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు అన్నారు మహమ్మద్ జూల్ పికర్ అలీ ఎస్ జి టి ఎం పీ పీ ఎస్ పొలస ఉర్దూ మీడియం పదవి విరమణ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని వారు కోరారు అనంతరం మహమ్మద్ జూల్ ఫికార్ అలీని సన్మానించారు ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్ సుందర్ అబ్దుల బేగ్ ఆత్మ చరణ్ రావు తస్లీమా పాషా తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలి

### ఉద్యమకారుల ఫోరం దీక్షా శిబిరంలో జెఎసి నాయకుల డిమాండ్

జగిత్యాల టౌన్ జూన్ 30 (ప్రజా జ్యోతి)

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ఎదుట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం శాంతి యుత దీక్షలు చేపట్టారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన ఈ దీక్షా శిబిరాన్ని తెలంగాణ ఉద్యమ జెఎసి నాయకులు చుక్క గంగారెడ్డి, సిరిసిల్ల రాజేందర్ శర్మ లు సందర్శించారు. దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలియ పరచారు. దీక్షా శిబిరంలో కూర్చొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యమకారులకు చేస్తున్న అన్యాయాలను, ఉద్యమ ఆకాంక్షలను ఈ చర్చించారు. దీక్షా శిబిరం ను ఉద్దేశించి చుక్క గంగారెడ్డి, సిరిసిల్ల రాజేందర్ శర్మ లు మాట్లాడుతూ
తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం ఉద్యమకారులు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు, రచయితలు అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ఉద్యమం పేరుతో గద్దె నెక్కిన గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించలేదన్నారు.
ఉద్యమకారులను అండగా ఉంచుకొని గద్దె



నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నేటికీ ఉద్యమ కారులను గుర్తించక పోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యమకారులకు తగిన న్యాయం చేయాలని కోరారు.
తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంతగానో పోరాటాలు చేశామని, ఉన్న ఉపాధిని పోగొట్టుకొని, భార్యా పిల్లలను సైతం వదిలి పెట్టి రోడ్లెక్కి ఉద్యమాలు చేయడంతోనే తెలంగాణ సాధ్యం అయిందన్నారు. అలాంటి ఉద్యమకారులకు ఎలాంటి గుర్తింపు గానీ, తగు ప్రభుత్వ సాయం గానీ అందించక పోవడం శోషనీయం అన్నారు. గత ఏడాది చేపట్టిన ప్రజా పాలనలో ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం నేటికీ ఆ ఊసే ఎత్తక పోవడం బాధాకరం అన్నారు. ఉద్యమకారులకు ప్రతి ఒక్కరికి పెన్షన్, ఇంటి స్థలాలు, గుర్తింపు కార్డుకు ఇవ్వాలని, ఆ స్థలాలలో ఇండ్ల నిర్మాణం కూడా ప్రభుత్వమే చేసి ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, నామినేటెడ్ పదవులలో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని కోరారు. వెంటనే ఈ ప్రభుత్వం కూడా స్పందించి ఈ డిమాండ్లతో పాటు తెలంగాణ ఉద్యమ కారుల సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తగిన గుణ పాఠం చెప్పి తీరుతామని పేర్కొన్నారు.

## మంత్రాలకు చింతకాయలు రాలుతాయి.

- పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న కేటుగాళ్లు.
- మంత్రాలు చేస్తాం, మరుగు మందులు ఇస్తాం, ఖతం చేయమన్నా చేస్తాం...
- బొట్టు పెట్టాలే, తాయత్తు కట్టాలే, లక్షలు గుంజాలే.

ప్రజాజ్యోతి, ఎల్లారెడ్డిపేట, (జూన్ 30)

బొట్టు పెట్టేటోడు, తాయత్తులు కట్టేటోడు బంగ్లాలు కడుతుండు, వారిని ఆశ్రయించిన వాళ్లు ఉన్న ఇల్లు అమ్ముకొని అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తిండికి లేకున్నా, కష్టపడి జీవించడానికి ఉపాధిలేకున్నా, వైద్యసదుపాయం లేకున్నా సామాన్య ప్రజలకు కేటు బాబాల ఆశీర్వాదం మాత్రం కావాలి. బాబాల పాదదూళి కావాలి దానిని నుదుటన పెట్టుకుంటే మొత్తం జీవితమే మారిపోతుందని మూఢనమ్మకం, అందవిశ్వాసం వారిది రాజకీయ నేతలు కూడా బాబాల వెంట ఉండి అండదండలు అందిస్తున్నారు. దొంగ బాబాల పలుకుబడిని, జనంలో అంద విశ్వాసాన్ని మరింత పెంచుతున్నారు. మూఢ రాజకీయ నేతలు కూడా వారికి తోడైతే ఇక జనం ఆ వైపు ఎలా వెళ్లకుండా ఉంటారు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు మన దేశానికి ఈ దొంగ బాబాలు, మంత్రగాళ్లు శాపంగా తయారయ్యారు. మూఢనమ్మకాలపై ప్రజల్లో అవగాహన కలిగించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో దారుణాలు చోటుచేసుకుంటున్నాయి.
మంత్రాలు చేస్తం, మరుగు మందులు ఇస్తాం, ఖతం చేయమన్నా చేస్తాం మంత్రాలు చేస్తాం, మరుగు మందులు ఇస్తాం, ఖతం చేయమన్నా చేస్తాం అంటూ ఫోన్లో మాట్లాడిన సంభాషణ బయటకు రావడంతో ప్రజలు అయోమయానికి గురి అవుతున్నారు. స్మశానవాటికలో అర్ధరాత్రి క్షుద్ర పూజలు చేస్తూ, ఫోన్ లో మాట్లాడిన మాటలు వింటే మాత్రం ఒళ్ళు జలదరిస్తుందని ప్రజలంటున్నారు. కాళ్లు చేతులు పడగొట్టాలంటే ఓ రేటు, ఖతం చేయాలంటే మరో రేటు ఇలా తయారయింది ప్రస్తుత తరుణం. మంత్రాల పేరుతో తనపై జరుగుతున్న కుట్రను ఆలస్యంగా గుర్తించిన బాధితుడు లబోదిబో మంటూ





పోలీసులను ఆశ్రయించాడు.
గతంలో కూడా ఓ మహిళకు మరుగు మందు ఇస్తాం నీ మొగుడు చెప్పినట్టు వింటాడు అని మాట్లాడుకున్న సంభాషణలు బయటకు రావడంతో పోలీసులను ఆశ్రయించారు. మంత్రాల పేరుతో మాయల పేరుతో జరుగుతున్న దోపిడీలను అరికట్టాల్సిన అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. మంత్రగాళ్ళ, దొంగబాబాల ఆగడాలు రోజురోజుకి మితిమీరుతున్నాయి. మంత్రాల మాయల పేరుతో జనాలకు కుచ్చుటోపి పెట్టడం మాత్రం ఆగడం లేదు.
బొట్టు పెట్టాలే..తాయత్తు కట్టాలే.. లక్షలు గుంజాలే వంశపారపర్యంగా తాయిత్తులు కడుతూ, బొట్లు పెడుతూ బ్రతుకుతున్నారు కొందరు. కానీ మరి కొంతమంది దొంగబాబాల అడుగుజాడల్లో నడుస్తూ, పేదప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నిలువు దోపిడీ చేస్తున్నారు. ఫిర్యాదులు వెల్లువెచ్చడంతో పోలీసులు దాడులు చేసి కేసులు నమోదు చేస్తే, రాజకీయ నాయకులను ఆశ్రయిస్తూ మళ్లీ దందాలకు తెరలేపుతున్నారు. తాతముత్తాతల నుండి భూతవైద్యం చేస్తున్నామంటూ ఉపాధి పొందుతున్నామంటూ అక్రమ మార్గంలో జనాలను నిలువు దోపిడీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకున్నట్లయితే ఎంతోమంది సామాన్య ప్రజలను కాపాడిన వారు అవుతారు. మూఢనమ్మకాలపై అంద విశ్వాసాలపై సామాన్య ప్రజానీకానికి అవగాహన కల్పించినట్లయితే దొంగబాబాలను, మంత్రగాళ్లను ప్రజలు నమ్మకుండా అవుతారు. అనారోగ్యం కలిగితే వైద్యులను సంప్రదించాలని అవగాహన కల్పించాలి. భూత వైద్యులను సంప్రదిస్తే సర్వం దోచుకుంటారని ప్రజలకు తెలియజేయాలి అప్పుడే సమాజంలో మార్పు మొదలవుతుంది.

## అందరికీ పిఎం బీమా చేయించాలి

- **సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించాలి**
- **మహిళా సంఘాల సభ్యులను ఓపెన్ స్కూల్ లో చేర్పించాలి**
- **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ బ్యూరో, జూన్ 30, (ప్రజాజ్యోతి)

పీఎంజెజెబివై, ఎస్.బి.వై, ఏ.పీ.వై వంటి బ్యాంకు ఖాతాదారుల బీమా పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి అందరికీ బీమా చేయించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లను, జిల్లా అధికారులను ఆదేశించారు.ప్రజావాణి అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి తక్కువ ప్రీమియంతో రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉన్న పీఎం బీమా యోజన పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. 17 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు అర్హత ఉన్న ఈ ప్రీమియం వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబ సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో బ్యాంకర్ల సహకారంతో ఇంటర్ విద్యా శాఖ అధికారులు విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు వంటి వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. వారందరూ పీఎం జేజేబివై బీమా చేసేలా చూడాలన్నారు. ప్రధానమంత్రి సూరజ్ ఘర్ ముక్త్ బిజిలీ యోజన కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లాలో ఒక రెవిన్యూ గ్రామాన్ని సోలార్ మోడల్ విలేజ్ గా ఎంపిక



చేయనున్నారని తెలిపారు. ఎంపికైన గ్రామానికి కోటి రూపాయల నిధులు కేటాయించి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు.
ఐదువేలకు పైగా జనాభా ఉన్న గ్రామాల్లో ప్రతి ఇంటికి, ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి సోలార్ ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.స్వయం సహాయక సంఘాల్లోని మహిళలందరూ పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్లో చేరేలా ప్రోత్సహించాలని అన్నారు
ఎంపీడీవోలు, ఎంపీఓలు ప్రత్యేక చొరవ తీసుకొని వీలైనంత ఎక్కువ మందిని ఓపెన్ స్కూల్లో చేర్పించాలని అన్నారు. అదేవిధంగా ఎక్కువమంది ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలని తెలిపారు.పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం ప్రకారం ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. పది మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు, పరిశ్రమల్లో తప్పనిసరిగా ఈ కమిటీలను ఏర్పాటు చేసి నివేదిక సమర్పించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.
భూభారతిలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి అర్జీదారులందరికీ నోటీసులు జారీ చేసి పరిష్కరించాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ పీడిని ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీఓలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## బోర్నపల్లి జగన్నాథ్ పూర్ గ్రామ ప్రజల దశాబ్దాల కల సాకారం

జగిత్యాల టౌన్,జూన్ 30, (ప్రజాజ్యోతి)

17 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు.నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేని గ్రామ ప్రజలు కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు బోర్నపెల్లి జగనాథ్ పూర్ గ్రామ ప్రజల దశాబ్దాల కల సాకారం చేసినందుకు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్త పరుస్తూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను



శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ బోర్నపల్లి జగన్నాథ్ పూర్ వంతెన అతి ముఖ్యమైనది.బోర్నపల్లి జగన్నాథ్ పూర్ వంతెన కోసం ముఖ్యమంత్రి,కేంద్ర మంత్రులను కలవడం జరిగింది.2024 డిసెంబర్ 18 తేదీ నాటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేశారు.
70 కోట్ల తో బోర్నపల్లి బెల్లల వంతెన నిర్మాణం.4 కోట్ల తో జగన్నాద్ పూర్ లో చెక్ డ్యాం నిర్మాణం తో 1000 ఎకరాలు పంట సాగు.జగన్నాథ్ పూర్ లో పాఠశాల అభివృద్ధి కి పూర్తిగా కృషి చేస్తా.
275 ఆర్టికల్ భాగంగా గిరిజన ఆదివాసి లకు నిధులు మంజూరు కోసం కృషి చేస్తున్నా.జగన్నాథ్ పూర్ గ్రామంలో అసైన్డ్ ల్యాండ్ కు పట్టాల విషయంలో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు.నాయకులు కోల శ్రీనివాస్, పాదం రాజు ,బీర్సా కవిత, శ్రీనివాస్, గంగా రామ్, శంకర్, తులసి ,అనిల్, మహాదు,నారాయణ ,మండల నాయకులు రవీందర్రావు, కాటిపల్లి గంగారెడ్డి, ఏనుగు మల్లారెడ్డి ,మర్రిపల్లి శ్రీనివాస్, గన్నేరాజిరెడ్డి ,అనుపురం శ్రీనివాస్,చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను కలిసిన వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ



జగిత్యాల టౌన్, జూన్ 30,(ప్రజాజ్యోతి)

జగిత్యాల వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన శ్రీనివాస్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు.వెంట మార్కెటింగ్ డియం ప్రకాష్ ఉన్నారు.

## మానవతా కార్యక్రమాలకు పెట్టింది పేరు సుంకే రవిశంకర్

చొప్పదండి ,జూన్ 30 (ప్రజా జ్యోతి):

మానవతా కార్యక్రమాలకు పెట్టింది పేరు మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అని చొప్పదండి మున్సిపల్ 6వ వార్డు మాజీ కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంగా 6వ వార్డులో మొక్కలు నాటారు. అనంతరం గంగాధర మండలం బూరుగుపల్లి లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో రవి శంకర్ దంపతులను సత్కరించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గత బిఆర్ఎస్ సంక్షేమ పాలనలో రవిశంకర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. భగవంతుడు సుంకే రవిశంకర్కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# పాశమైలారం రసాయన పరిశ్రమలో అగ్ని ప్రమాదం

## మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక సంగారెడ్డి జిల్లా,పాశమైలారంలో పారిశ్రామిక వాడాలోని ఒక రసాయన పరిశ్రమలో సోమవారం సంభవించిన భారీ అగ్ని




ప్రమాదం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం, పలువురికి తీవ్ర గాయాలు కావడం దురదృష్టకరమన్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని, మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించటంతో పాటు,గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు నామ సంతాపాన్ని తెలిపారు. ఇటీవల నెలల వ్యవధిలోనే రాష్ట్రం లో పలు చోట్ల వరుసగా సంభవించిన అగ్ని ప్రమాదాలు ప్రాణ నష్టాలను, ఆస్తి నష్టాలను కలిగించాయని ఇది ఆందోళన కలిగించే విషయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినమైన విధానాలు రూపొందించాలని నామ డిమాండ్ చేశారు.

# భూభారతి, రేషన్ కార్డులను తక్షణమే పూర్తి చేస్తున్నాం..

## తల్లాడ తహశీసిల్దార్ సురేష్ కుమార్..

తల్లాడ, జూన్ 30 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండల వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను



సత్వరమే పూర్తి చేస్తున్నామని తల్లాడ తహశీల్దార్ సురేష్ కుమార్ సూచించారు. సోమవారం ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తల్లాడ మీసేవ కేంద్రాల నుంచి 1398 అప్లికేషన్స్ వచ్చాయని , వాటిలో 906 రేషన్ కార్డులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. మిగిలిన 493 రేషన్ కార్డుల్లో 300 వరకు ఆన్లైన్ చేస్తున్నామని, మరో 193 పెండింగ్ లో ఉన్నాయన్నారు. జూన్ రెండో తేదీ నుండి 20వ తేదీ వరకు భూభారతి సభలు ఉండటం వల్ల కొంత ఆలస్యం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆర్ ఐ, సర్వేయర్, ఇతర అధికారులు డిప్యూటేషన్ లో ఉండటం వల్ల కొంచెం జాప్యం జరిగిందన్నారు. మిగతావి కూడా సకాలంలోనే పూర్తి చేస్తామన్నారు. కార్డులు రానివారు ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం తనను నేరుగా కలవచ్చునని ఈ సందర్భంగా తహశీసిల్దార్ సురేష్ తెలిపారు.

# ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన కలెక్టర్

ఇల్లందు, జూన్ 30, ప్రజాజ్యోతి:

ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలను సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించారు.

వైద్యశాల ఆవరణలో గల బర్త్ వెయిటింగ్ రూమ్స్ స్పెషల్ రూమ్స్ గా రీ మోడల్ చేయడానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. వైద్యశాలలోని లోతట్టు ప్రాంతాలలో వీలైనన్ని ఇంకుడు గుంతలను మున్సిపాలిటీ సహాయంతో ఏర్పాటు చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు సింగరేణి సహాయంతో మట్టితో లెవెల్ చేయించాలని, వైద్యశాలలోని డెంటల్ సర్వీసెస్ ను పేషెంట్స్ కు అత్యంత ఖర్చుతో కూడుకున్న రూట్ కెనాల్ ట్రీట్మెంట్ ఏర్పాటు చేయటానికి ఎస్టిమేషన్ పంపాలని కోరారు. వైద్యశాలలో శానిటేషన్ లైనింగ్ టాప్స్ రిపేర్ కొరకు ఎస్టిమేషన్, ఇన్ పేషంట్స్ అటెండర్స్ కొరకు ఒక వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు, వైద్యశాలలో పురుషులు, స్త్రీలకు సంబంధించి ఓపి టికెట్ కౌంటర్లు, ఫార్మసీ దగ్గర కూడా మేల్ అండ్ ఫిమేల్ కౌంటర్స్ వేర్వేరుగా ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపాలని పేర్కొన్నారు. వైద్యశాలలో చిన్న పిల్లల వార్డు, జనరల్ వార్డును సందర్శించి పేషంట్స్ బాగోగులు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో శానిటేషన్, పేషంట్ సర్వీసెస్ ను నిరంతరాయంగా అందిస్తున్న హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డా. రవిబాబు, ఇల్లందు సూపరిండెంట్ డా. హర్షవర్ధన్, వైద్యులు డా. రాం నివాస్, తహసీల్దార్ కోట రవికుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పల్లె పోరులో ఎవరు పవర్ ఫుల్..?

- బీఆర్ఎస్ కు సవాల్ గా పంచాయితి ఎన్నికలు..?
- భారీ చేరికలతో ముందడుగులు వేస్తున్న ఎర్రజెండా
- వలసదారులతో చతికలపడుతున్న అధికార కాంగ్రెస్
- చాప కింద నీరుల విస్తరిస్తున్న బీజెపి
- ఈ నెలలో వెలువడనున్నఎన్నికల నోటిఫికేషన్ ?
- పంచాయితి పోరుకు సంసిద్ధం అవుతున్న ఆయ పార్టిలు..

**జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ బలహీన పడడం, ఒక్క సీటుతో ఎర్రజెండాకు పూర్వ వైభవం సంతరించడం, కాంగ్రెస్ పార్టీ వలస దారులతో జత కట్టి చతికిల పడడం,చాపకింద నీరుల బీజెపి గ్రామాల్లో విస్తరించడంతో రాబోయే పల్లె పోరులో పవర్ ఫుల్ ఎవరో తేల్చుకోవడం కష్టంగా మారింది.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి ) :

హైకోర్ట్ తీర్పుతో త్వరలో జరగనున్న ఈ ఎన్నికలకు అన్ని పార్టీలు తమ తమ బలాలు చూపించేందుకు జిల్లా నాయకులతో కలిసి



అనేక గారడీలు చేస్తున్నప్పటికీ.. ఈ సారి ఎన్నికలు ప్రతి పార్టీకు గట్టి సవాల్ గా మరనున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే పల్లె సమరం పై పలు పార్టీ నేతలు తమ వ్యూహాత్మక చర్యలకు పదును పెడుతూ గెలుపు గుర్రాలను వెతికే పనిలో పడ్డారు. చివరిగా జరిగిన సాధారణ ఎన్నికలలో జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నప్పటికి కొత్తగూడెం , భద్రాచలం నియోజకవర్గలలో సిపిఐ , బిఆర్ఎస్ చెరొక స్థానాలను గెలుచుకుంది. అయితే తదుపరిగా జరిగిన కొన్ని నాటకీయ పరిణామాలతో భద్రాచలం ఎమ్మెల్యే కాంగ్రెస్ తీర్థం పుచుకోవడంతో జిల్లాలో ఆ పార్టీ కి గట్టి ఎదురు దెబ్బ తగిలినట్టయ్యింది. దీంతో రానున్న స్థానిక ఎన్నికలు బీఆర్ఎస్ కు సవాల్ గా మారింది .

### బలహీనంగా బిఆర్ఎస్ ..

ఉద్యమ రాష్ట్రాన్ని పదేళ్ళు పాలించి.. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవి చూసిన బిఆర్ఎస్ జిల్లాలో బలహీన పడుతుంది. ఈ పార్టీ గుర్తుతో గెలిచిన ఏకైక ఎమ్మెల్యే అభ్యర్థి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో గులాబి జెండా పరిస్థితి జిల్లాలో మరింత ధీనంగా మారింది. గత పదేళ్ళలో ఈ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గిరిజన జిల్లాలో కోకొల్లలుగా ఉన్న వాటి తాలుకు ప్రయోజనాలు మాత్రం ఆశించిన మేర ఇక్కడ ఆ పార్టీకి దక్కలేదు. దానికి ప్రధాన కారణం జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకుల ఒంటెద్దు పోకడలేనని భాహిర్గతమయ్యింది. దీంతో అందరికి అందుబాటులో ఉండే నాయకునిగా పేరొందిన కోత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సైతం ప్రస్తుతానికి తన ఉనికిని కోల్పోతున్నారు. దీంతో జిల్లా కేంద్రం లో సరైన నాయకత్వం లేక ఆ పార్టీ భిక్కు భిక్కుమంటోంది . కాగ జిల్లాలోని మిగిలిన నాయకులు సైతం ఎక్కడికక్కడ ప్రజల నుండి మద్దతు కూడగట్టుకోవడంలో విఫలమవుతున్నారు. ఈ కారణాలతో బీఆర్ఎస్ చోట మోట నాయకులు , కార్యకర్తలు వలస బాట పట్టడం కనిపిస్తూనే ఉంది. ఇప్పటికైన గులాబీ అధిష్టానం త్వరతగతిన దిద్దు బాటు చర్యలు చెప్పట్టకపోతే జిల్లాలో కారు స్పీడు మరింత బలహీన పడే అవకాశం ఉంది.

### ఎర్రజెండాలో కొత్త జోష్..

కాంగ్రెస్ పార్టీ పొత్తుతో రాష్ట్రం లో ఏకైక కొత్తగూడెం అసెంబ్లీ స్థానం కైవసం చేసుకున్నసిపిఐ పార్టీ నేడు జిల్లా వ్యాప్తంగా ఎర్ర జెండాను రెపరెపలాడిస్తుంది. గత కొంతకాలంగా ఉనికి కోల్పోయిన కమ్యునిస్టులు.. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనంనేని గెలుపుతో ఒక్కసారిగా పూర్వ వైభవాన్ని సంతరించుకున్నారు. దీంతో రాబోయే పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ తన సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నట్లు కనబడుతుంది. ఇప్పటికే కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతీ పల్లెలో తమ జెండా పాతే పనిలో కూనంనేని బృందం నిమగ్నమయ్యింది.

పక్కా ప్రణాళికతో, ప్రతీ పంచాయతీలో గెలుపు గుర్రాలను అన్వేషిస్తూ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఆయా నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ పార్టీ బలోపేతంపై.. కూనంనేని ప్రధాన అనుచరుడు, ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబిర్ పాషా పలుమార్లు చర్చలు జరుపుపతున్నట్లు తెలుస్తుంది. దీంతో రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎక్కువ సీట్లను తమ ఖాతాలో వేసుకునేందుకు సిపిఐ వర్గం అహర్నిశలు శ్రమిస్తుంది. ఒకవేళ ఈ ప్రయత్నాలు కనుక సఫలిక్రుతమైతే మరో రెండు దశాబ్దాల పాటు కమ్యునిస్టులు అన్ని స్థానిక ఎన్నికలలో తమ పాత చరిత్రను 'కొత్తగూడెం కార్పోరేషన్ సాక్షిగా' తిరిగిరాస్తారు.

### వలసదారులతో కాంగ్రెస్ తికమక..

కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కొంతమంది ఇతర పార్టీ నేతలు వలస బాట పడుతూ ఆ పార్టీని తికమక పరుస్తున్నారు. గతంలో బిఆర్ఎస్, బిజెపి, కమ్యునిస్టులుగా ఉన్న కొంత మంది నాయకులు అధికార పార్టీ మోహంతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మరింత బలోపేతం కోసం ఆ పార్టీ సైతం వలస నేతలను ఆహ్వానించడంతో.. మొదటి నుండి అందులో శ్రమించిన కాంగ్రెస్ కార్యకర్తలకు సరైన గుర్తింపు లేకుండా పోతుంది. దీంతోపాటు వలసదారులుగా వచ్చిన కొందరు జిల్లాలో గ్రూపులుగా ఏర్పడి హడావుడి చేయడంతో హస్తం పార్టీలో విభేదాలు పులుముకున్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే వీటిని చక్కబెట్టేందుకు జిల్లా నాయకత్వం ఇప్పటి వరకు ఎలాంటి దిద్దింపు చర్యలు చేపట్టలేకపోతుంది. దీంతో రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి , ప్రతిపక్ష పార్టీ పోటీల కంటే సొంత పార్టీ నేతల అలకలకు స్వస్తి పలికడమే సవాల్ గా మరనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు నాలుగు గ్రూప్ లుగా ఏర్పడి ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత సమాచారం మేరకు వలస ఎమెల్యే తెల్లం వెంకట్రావు తిరు వల్ల చర్ల మండలంలోని కొందరు నేతలు ఆ పార్టీని వీడి వెళ్లేందుకు సిద్దమవుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా అడుగులు వేస్తుందో లేక పార్టీ శ్రేణుల అలకలకు చతికలపడుతుందో తెలియాల్సివుంది.

### విస్తరిస్తున్న బిజెపి ..

దేశంలో తిరుగులేని శక్తిగా అవతరించిన బిజెపి తెలంగాణలోను అదే ఊపుతో ముందుకు సాగుతుంది. గతానికి భిన్నంగా ఆ పార్టీ ప్రజల మద్దత్తు కుడగట్టుకుంటూ చాపకింద నీరుల విస్తరిస్తోంది. భద్రాద్రి జిల్లాలో ఇప్పటివరకు బిజెపి కి చెప్పుకోదగ్గ గెలుపులు ఏమి లేనప్పటికి ఆ పార్టీ కార్యకర్తలు మాత్రం పట్టు విడవని విక్రమార్కుల్ల ప్రచారం కొనసాగిస్తూనే ఉన్నారు. దీంతో గత పరిస్థితులు ఎలా ఉన్న ప్రస్తుత పంచాయితి ఎన్నికల్లో మాత్రం కమల దళం కదం తోక్కెల కనిపిస్తుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు కొందరు బిజెపి వైపు చూస్తున్నారంటే ఆ కాషాయం పార్టీ జిల్లాలో ఎంతల విస్తరిస్తుందో తేట "తెల్లం" అవుతోంది. ఏది ఏమైనా గతానికి భిన్నంగా ఉన్న ఈ ఎన్నికలలో పంచాయతీ వాసులు ఎటు వైపు మొగ్గు చూపి ఏ పార్టీని పవర్ ఫుల్ నిలబెడతారో వేచి చూడాలి మరి.

# బీజేపీ విధానాల వల్లే వ్యవస్థల విధ్వంసం.

సత్తుపల్లి జూన్30(ప్రజా జ్యోతి).

సిపిఎం సత్తుపల్లి పట్టణ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో రావి వీర వెంకయ్య భవన్లో సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభించారు.ఈ క్లాసులకు ప్రిన్సిపల్ గా సిపిఎం మండల కార్యదర్శి జాజిరి జ్యోతి వ్యవహరించారు, బీజేపీ అనుసరిస్తున్న నిరంకుశం విధానాల వల్లే చట్టభద్ద, రాజ్యాంగ బద్ద వ్యవస్థలు విధ్వంసం అవుతున్నాయని జిల్లా అకాడమిక్ సెల్ బాధ్యులు బండారు రమేష్ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు నాయకత్వం పట్టణ రూరల్ లో 2 రోజుల పాటు జరుగుతున్న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అనుసరించిన నిరంకుశ, అప్రజాస్వామిక విధానాల వల్ల గత 11 సంవత్సరాల కాలంలో చట్టబద్ద, రాజ్యాంగ బద్ద వ్యవస్థలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని విమర్శించారు.తమ విధానాలకు మద్దతు తెలపని వారిని, నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడేవారిని ఇబ్బందులకు గురి చేస్తూ అణిచివేస్తు న్నారని విమర్శించారు. వ్యవస్థ గతంలో ఎన్నికల కమిషనర్ ను నియమించే ప్రక్రియ లో ఉన్న న్యాయ వ్యవస్థ భాగస్వామ్యన్ని పూర్తిగా తొలగించి, కమిషనర్ ను ఎన్నుకునే విషయంలో కేంద్రానికి పూర్తిగా అధికారాలు ఇచ్చిందని విమర్శించారు.ఇప్పుడు కొత్తగా రాజ్యాంగంలో లౌకిక సోషలిస్టు పదాలను పూర్తిగా తొలగించి దేశాన్ని ఏక కేంద్ర రాజ్యాంగంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందని ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేదాకా సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. శిక్షణ తరగతులలో బండారు రమేష్ మతం మతోన్మాదం అనే అంశం పై క్లాసు బోదించారు.ఆదిమ సమాజంలో ఏర్పడిన మిగులపై ఆధిపత్యం చేలాయించడానికి, భూస్వామ్య సమాజంలో తిరుగుబాటు రాకుండా ప్రశ్నించకుండా ప్రజలపై అశాస్త్రీయ భావాలు రుద్దారని అన్నారు.ప్రజల విశ్వాసాలు ఆహార అలవాట్ల పై జరుగుతున్న దాడులను వ్యతిరేకించాలని అన్నారు.మతాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని, కానీ రాజ్యం దోపిడీని కొనసాగించడానికి మూఢ బావాలు పెంపొందించి మతోన్మాద విధానాలను కొనసాగిస్తున్నదని అన్నారు.పార్టీ కార్యకర్తలు సమాజంలో జరుగుతున్న అంశాలను శాస్త్రీయ కోణంలో అధ్యయనం చేసి సిద్ధాంతిక అవగాహన కలిగి ఉండి ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి సిపిఎం డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, కమిటీ సభ్యులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, సిపిఎం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, రైతు సంఘం నాయకులు రావుల రాజబాబు, డివిజన్ కమిటీ సభ్యులు, పాకలపాటి ఝాన్సీ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బద్యతండా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ

రఘునాధపాలెం ప్రజా జ్యోతి

రఘునాథ పాలెం మండలంలోని బద్యతండా గ్రామపంచాయతీ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ యనుముల రేవంత్ రెడ్డి,ఆదేశాల మేరకు ఖమ్మం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరావు,సిఫారసు మేరకు




సోమవారం బద్యతండా గ్రామపంచాయతీ నందు, 12మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాములు, గ్రామపంచాయతీ సెక్రెటరీ సునీత మేడం, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ కోటేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూక్యా దేవి, బానోతు లాల్ సింగ్, షేక్ చాందేమియా, నునావత్ అచ్చమ్మ,మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ప్రైవేట్ బ్లడ్ బ్యాంకులను తనిఖీ చేయాలి

## అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఆదేశానుసారం ఖమ్మం లో అన్ని ప్రైవేట్ బ్లడ్ బ్యాంకు లనువైద్య ఆరోగ్య శాఖ, డ్రగ్ ఇన్స్పెక్టర్ సంయుక్త తనిఖీలలో భాగంగా మొదటగా నోవా కేర్ బ్లడ్ బ్యాంకు ను తనిఖీలు జిల్లా




వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి, అసిస్టెంట్ డైరెక్టర్ డ్రగ్ కంట్రోల్ అరవింద్, జిల్లా అభివృద్ధి అధికారి, కె.రాంగోపాల్ రెడ్డి ఖమ్మం జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, కొత్తగూడెం జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్వని ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అన్ని అనుమతులను చెక్ చేసి,నిర్వహణ రిజిస్టర్లను, నిర్వాహణ సిబ్బంది వివరాలు, బ్లడ్ తీసే విధానం, దానిని నిలువ చేసే విధానాలను పరిశీలించారు.తలసేమియా రోగులకు అందిస్తున్న బ్లడ్ వివరాలను అడిగి తెలుసుకొన్నారు. మెరుగైన నిర్వహణ కొరకు తగిన సూచనలు చేశారు.నిబంధనలకనుగుణంగా బ్లడ్ బ్యాంకు పనిచేయాలని ఆదేశించారు. తదనంతరం విధుర బ్లడ్ బ్యాంకు తనిఖీలు చేసి బ్లడ్ నిలువలు వేరే చోట వక గదిలో నిలువ చేయటాన్ని గమనించి ఆ గదిని పూర్తి స్థాయిలో పరిశీలించి అట్టి నిలువలను డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో వాటిని లెక్కించి దాని పై తగు కఠిన చర్యలు చేపట్టి ఆ సాంపిల్స్ ను ఐ పి ఎం ల్యాబ్ కు పంపి వాటి స్థితి గతులను పరీక్షలు జరిపి తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. తదనంతరం బ్లడ్ బ్యాంకు ను పూర్తి స్థాయిలో పరిశీలించి,నియమ నిబంధనలు పాటిస్తూ రోగులకు సరైన బ్లడ్ ను అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ. డాక్టర్ సైదులు, బ్లడ్ బ్యాంకు ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకట రమణ, డిప్యూటీ డెమో జి.సాంబశివరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హెూంగార్డు అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హెూంగార్డు అధికారులకు



పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఉద్యోగ విరమణ పొందిన

ఎండి. అబ్దుల్ గని, ఎస్సై సి సి ఆర్ బి
ఎండి. అబ్దుల్ రషీద్ ఎస్సై సి సి ఆర్ బి
ఆర్. వెంకటరత్నం ఎస్సై డబ్ల్యూ టి ఎస్
వీపీ. పద్మ కుమార్ ఏఎస్ఐ ఖమ్మం వన్ టౌన్
ఆర్. శ్రీశైలం హెచ్ సి
ఎన్. రఘునాథయ్య కానిస్టేబుల్ బోనకల్ పీస్
బి.పూర్ణచంద్రరావు హెూంగార్డు
జి. సత్యవతి హెూంగార్డు ఈ కార్యక్రమంలో ఎ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్ , నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, సురేష్, నాగులుమీరా, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, హెూంగార్డు అసోసియేషన్ అధ్యక్షుడు బంక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బనకచర్లపై కేంద్ర నిర్ణయం స్వాగతిస్తున్నాం

**బీఆర్ఎస్ పోరాట విజయమన్న హరీష్, కవిత**

హైదరాబాద్,జూన్ 30(ప్రజాజ్యోతి): పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఇది భారాస, తెలంగాణ ప్రజల పోరాట విజయమని అన్నారు. తెలంగాణ జలాలపై ఏపీ చేస్తున్న కుట్రలకు ఇదో చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిలిపివేసేంత వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని కమిటీ అభిప్రాయపడింది. పోలవరం–బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి నిరాకరించడం హర్షణీయమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ నిర్ణయం తెలంగాణ జాగృతి, భారాస సాధించిన విజయమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇకనైనా తెలంగాణ ప్రయోజనాల కోసం పని చేయాలన్నారు. ‘ బనకచర్లపై అపెక్స్ కౌన్సిల్ నిర్వహించాలని కేంద్రాన్ని డిమాండ్ చేయాలి. రాష్ట్రానికి 968 టీఎంసీలను ప్రాజెక్టుల వారీగా కేటాయించేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత డిమాండ్ చేశారు.
























Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967